Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 167 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 26 జూన్ 2025 24-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో జిల్లాలు,నియెజకవర్గాలు మండలాల వారీగా " సత్యమేవ జయతే " తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

# ముంచుకొస్తున్న జూలై..

న్యూ బాబా వంగా చెప్పింది జరుగుతుందని.. జపాన్‌కు చెందిన మాంగా కళాకారిణి రియో టాట్సుకి 2025 జూలై 5న భారీ విపత్తు సంభవిస్తుందని అంచనా వేసింది. నగరాలు మునిగిపోవడం, సునామీ వంటివి ఆమె అంచనాలలో ఉన్నాయి. ఈ అంచనాల వల్ల జపాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రశాంతంగా ఉండమని కోరినప్పటికీ, పర్యాటక రంగం తీవ్రంగా దెబ్బతింది.
%=ఎశీఝ్ంబనిఅ%: ముంచుకొస్తున్న జూలై.. భయంతో వణికిపోతున్న జపాన్ ప్రజలు! న్యూ బాబా వంగా చెప్పింది జరుగుతుందని..జపాన్‌ను ఓ భారీ విపత్తు ముంచెత్తనుందని జపాన్‌కు చెందిన మాంగా కళాకారిణి, న్యూ బాబా వంగా అని పేరొందిన రియో టాట్సుకి అంచనా వేసింది. అది కూడా డేట్‌తో సహా విపత్తు గురించి చెప్పింది. జూలై 5, 2025న జపాన్‌ను ముంచెత్తే భారీ విపత్తు గురించి ఈ కార్టూన్ క్యారెక్టర్ అంచనా వేయడంతో ప్రస్తుతం జపాన్‌లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. జూలై 5వ తేదీ దగ్గరికి వస్తుండటంతో ఏం జరగబోతుందో అని ప్రజలంతా భయపడుతున్నారు. ఓ కార్టూన్ క్యారెక్టర్ అంచనా వేస్తే ఇంత భయపడాలా అంటూ.. గతంలో ఆ క్యారెక్టర్ చెప్పిన చాలా విషయాలు జరిగాయి. అందుకే అక్కడి వారు రియోటాట్సుకి అంచనాలను బలంగా నమ్ముతారు.

**జూలై 5న ఏం జరగబోతోంది?**

"ది ఫ్యూచర్ ఐ సా" పుస్తకం ప్రకారం.. జూలై 5, 2025న జపాన్‌లో ఒక విపత్తు సంభవిస్తుందని, దాని ఫలితంగా నగరాలు సముద్రంలో మునిగిపోతాయని రియో టాట్సుకి అంచనా వేసింది. నీటి అడుగున పేలుడు లేదా అగ్నిపర్వత విస్ఫోటనం గురించి ఈ అంచనా సూచిస్తుంది. ఆమె దృష్టిలో మరిగే సముద్రాలు, భారీ బుడగలు, 2011 టోహోకు భూకంపం కంటే శక్తివంతమైన అలలు ఉన్నాయి. ఇది దక్షిణ జపాన్, సమీప ప్రాంతాలను తాకే మెగా-సునామీ వచ్చే అవకాశం ఉందని సూచిస్తుంది.ఆమె భయంకరమైన అంచనా పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపించింది. జూన్ చివరి నుండి జూలై ప్రారంభం వరకు హాంకాంగ్ నుండి జపాన్‌కు విమాన బుకింగ్‌లు 83 శాతం తగ్గాయని నివేదికలు చెబుతున్నాయి. ప్రజలు భయపడుతున్నారు, జపాన్‌కు ప్రయాణాలు ప్లాన్ చేసుకున్న చాలా మంది ఇప్పుడు రద్దు చేసుకుంటున్నారు, రియో చెప్పినట్లు జరగకపోయినా భయంకరమైనది ఏదైనా జరగవచ్చు అనే భయంతో ప్రజలు జపాన్‌లో పర్యటించేందుకు భయపడుతున్నారు. ట్రావెల్ ఏజెన్సీలు, విమానయాన సంస్థలపై కూడా దీని ప్రభావం పడింది. కొంతమంది ప్రయాణికులు సంభావ్య విపత్తు ఒత్తిడి చాలా ఎక్కువగా ఉందని, వారు రిస్క్ తీసుకోవడం కంటే సురక్షితంగా ఉండటానికి ఇష్టపడతారని అంటున్నారు.

**జపాన్ అధికారులు ఏమంటున్నారు?**

జపాన్ అధికారులు ప్రజలు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నివేదికల ప్రకారం.. మియాగి గవర్నర్ యోషిహిరో మురై పౌరులు, ప్రయాణికులు భయపడవద్దని విజ్ఞప్తి చేశారు. విపత్తుపై అధికారిక హెచ్చరిక లేదని, కేవలం పుకార్ల ఆధారంగా ప్రయాణ ప్రణాళికలను రద్దు చేసుకోవద్దని ఆయన కోరారు. పర్యాటక పరిశ్రమ పెద్దగా నష్టపోకూడదని, జూలై ఎటువంటి సంఘటనలు లేకుండా గడిచిపోతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

**రియో టాట్సుకి గత అంచనాలు**




రియో టాట్సుకి అంచనాలు వేయడం కొత్త కాదు. ఆమె ఇంతకుముందు వేసిన అంచనాలను ఒకసారి పరిశీలిస్తే.. 2011 టోక్యో భూకంపం, ప్రిన్సెస్ డయానా, ఫ్రెడ్డీ మెర్క్యురీ మరణాలు, కోవిడ్-19 మహమ్మారి వంటివి రియో ముందే అంచనా వేసింది. 2030లో కొత్త వైరస్ వేరియంట్ కనిపించే అవకాశం ఉందని కూడా ఆమె హెచ్చరించింది. ఇది మరింత ప్రమాదకరమైనది కావచ్చు అని ఆమె చెప్పింది.

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

- ప్రపంచ సాంకేతిక పటంలో ఏపీకి కీలక స్థానం!
- అమరావతిని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు
- జూన్ 30న విజయవాడలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో జాతీయ వర్క్‌షాప్
- 2026 జనవరికి అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ ఏర్పాటు లక్ష్యం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యం
- దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటుకు ఐబీఎం సన్నాహాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని అంతర్జాతీయ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా క్వాంటం టెక్నాలజీలపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను అమరావతి క్వాంటం వ్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించనుంది. ఈ నెల 30న విజయవాడలో జరగనున్న ఈ కీలక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. దీనికి సన్నాహకంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖ విజయవాడలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీని పూర్తిస్థాయిలో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా క్వాంటం కంప్యూటింగ్, సంబంధిత టెక్నాలజీలలో భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ జాతీయ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశం.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని అంతర్జాతీయ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా క్వాంటం టెక్నాలజీలపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను అమరావతి క్వాంటం వ్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించనుంది. ఈ నెల 30న విజయవాడలో జరగనున్న ఈ కీలక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. దీనికి సన్నాహకంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖ విజయవాడలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీని పూర్తిస్థాయిలో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా క్వాంటం కంప్యూటింగ్, సంబంధిత టెక్నాలజీలలో భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ జాతీయ వర్క్‌షాప్ ముఖ్య

మిగతా 2లో



# రేవంత్‌తో టోనీ బ్లెయిర్ భేటీ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక ప్రణాళిక తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ బృహత్తర లక్ష్య సాధనకు తమవంతు సహకారం అందిస్తామని కూడా బ్లెయిర్ హామీ ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఆ భేటీ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' గురించి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. ముఖ్యంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడం వంటి కీలక లక్ష్యాలపై వారి మధ్య చర్చ జరిగింది.ఈ చర్చల నేపథ్యంలోనే టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ సంస్థకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. '

## స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..




2

## గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని తాండూరు పోలీసులు..



3

## భారత్‌తో చర్చలకు సిద్ధం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



2

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

ఉద్దేశం. ఒక రోజు పాటు జరిగే ఈ సదస్సులో క్వాంటం హార్డ్వేర్తో పాటు ఇతర కీలక అంశాలపై నిపుణులతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఉంటాయి.ఐబీఎం, టీసీఎస్, అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధులు, నీతి ఆయోగ్ అధికారులు, వివిధ ఐఐటీల ప్రొఫెసర్లు, నిపుణులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ప్లీనరీ సెషన్లలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటం వ్యాలీ ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించి, "అమరావతి డిక్లరేషన్"ను అధికారికంగా విడుదల చేయనున్నారు. దీంతో పాటు క్వాంటం స్టార్టప్, క్వాంటం డిక్లరేషన్ పుస్తకాన్ని కూడా సీఎం ఆవిష్కరిస్తారు.రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం, ప్రఖ్యాత సంస్థలైన ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీలు అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్కును ఏర్పాటు చేయనున్నాయి. ఇందులో భాగంగా, ఐబీఎం సంస్థ దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ను అమరావతిలో నెలకొల్పనుంది. రెండు 156 క్యూబిట్ క్వాంటం సిస్టంలను ఐబీఎం ఇక్కడ ఇన్స్టాల్ చేయనుంది. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఎల్ అండ్ టీ సంస్థ సమకూర్చనుంది. టీసీఎస్ సంస్థ క్వాంటం కంప్యూటింగ్ సేవలతో పాటు హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్ను అందించనుంది. వైద్యారోగ్యం, ఆర్థిక, ఉత్పత్తి రంగాలతో పాటు అనేక ఇతర రంగాలకు ఈ క్వాంటం వ్యాలీ సేవలందించనుంది.ఈ ప్రాజెక్టుపై ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ, "అమరావతిలో 2026 జనవరి నాటికి భారతదేశపు మొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్తో పాటు ప్రపంచవ్యాప్తంగా విద్య, వైద్యారోగ్యం, ఫార్మా, అగ్రిటెక్, మెడ్టెక్ సంస్థలు ఈ వ్యాలీ సేవలను వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో లక్షల మంది ఇక్కడ పనిచేసే అవకాశం ఉంది. స్టార్టప్లతో పాటు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఏపీ యువతకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నైపుణ్య శిక్షణ కూడా అందిస్తాం. క్వాంటం టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్నది కేవలం అపోహ మాత్రమే. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగానే ఈ సెంటర్ పనిచేస్తుంది. క్వాంటం కంప్యూటింగ్ ఉత్పాదకతను పెంచి తద్వారా సంపద, సమృద్ధిని సాధించేందుకు దోహదపడుతుంది" అని తెలిపారు.క్వాంటం టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకునే తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. సమీప భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ఊహించని వేగంతో జనజీవితంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు."క్వాంటం కంప్యూటింగ్ అత్యంత వేగంగా, కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు అత్యంత సురక్షితమైన క్వాంటం క్రిప్టోగ్రఫీ వైపు మళ్లుతున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రక్షణ రంగం, వైద్యారోగ్యం, విద్య వంటి అనేక రంగాల్లో క్వాంటం వినియోగం పెరుగుతోంది. నెలలు, సంవత్సరాలు పట్టే పరిశోధనా సమయం క్వాంటం టెక్నాలజీతో నిమిషాలు, గంటల్లోకి తగ్గిపోతుంది. రాష్ట్రంలోని యువత ఐటీ రంగంలో నిష్ణాతులు కాబట్టి, ఈ విప్లవాన్ని అందిపుచ్చుకుని నాయకత్వం వహించగల సత్తా ఏపీకి ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఏపీ కీలక స్థానానికి చేరుతుంది. క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై దేశమంతా ఇప్పుడు ఏపీ వైపు, అమరావతి వైపు చూస్తోంది" అని ప్రద్యుమ్న వివరించారు.

విజయవాడలో జరిగిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న క్వాంటం టెక్ నిపుణులు ఈ టెక్నాలజీ విద్య, వైద్యం, రక్షణ, ఫార్మా, ఉత్పాదక రంగాలకు అపార ప్రయోజనాలను చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. టీసీఎస్ సలహాదారు, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యుడు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్వాంటం కంప్యూటింగ్పై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. ఔషధాల ఆవిష్కరణ, ఈవీ బ్యాటరీలు, బిన్ ప్యాకింగ్, కార్గో డెలివరీ, రూట్ ఆప్టిమైజేషన్, ఇమేజ్ క్లాసిఫికేషన్ వంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఉపయోగించవచ్చని ఆయన సూచించారు. స్టాక్ మార్కెట్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కూడా ఇది విస్తృత సేవలు అందిస్తోందని, నేషనల్ క్వాంటం మిషన్లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటవుతోందని, ఇది దేశానికి ఒక దిక్సూచిగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు.ఐబీఎం డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్వాంటం కంప్యూటింగ్ వినియోగం, పెట్టుబడులు వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ తరుణంలో అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటు కీలక పరిణామమని అన్నారు. 2029 నాటికి "స్టార్లింగ్" అనే భారీస్థాయి క్వాంటం కంప్యూటింగ్ సిస్టమ్ను ఐబీఎం రూపొందిస్తోందని, దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ఎల్టీఐ మైండ్ట్రీ లీడ్ విజయరావు మాట్లాడుతూ లాజిస్టిక్స్, సప్లై చైన్, మాన్యుఫాక్చరింగ్, హెల్త్కేర్, రోబోటిక్స్ వంటి రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. రిస్క్ అనాలిసిస్, క్లైమేట్ చేంజ్, క్రిప్టోగ్రఫీ ఆప్టిమైజేషన్ వంటి అంశాలకు ఈ టెక్నాలజీ విస్తరిస్తోందని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీ సెంటర్లో ఐబీఎం, టీసీఎస్ సంస్థలతో కలిసి ఎల్టీఐ మైండ్ట్రీ కూడా భాగస్వామ్యం వహిస్తుందని ఆయన వెల్లడించారు.భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, అటువంటి నియంతృత్వ పోకడలు, అహంకారం ప్రజాస్వామ్యంలో ఎప్పటికీ చెల్లవని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి రాజ్యాంగ మూల సిద్ధాంతాలను ఎవరూ విస్మరించరాదని ఆయన హితవు పలికారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి (జూన్ 25) 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, 1975 జూన్ 25వ తేదీ భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని, దేశ చరిత్రలోనే అదొక చీకటి దినమని అభివర్ణించారు. "అది భారత రాజ్యాంగాన్ని, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసిన రోజు. ఏకంగా 21 నెలల పాటు దేశమంతటా అత్యవసర పరిస్థితి విధించారు. ఇది తప్పు అని ప్రశ్నించిన వారిని జైళ్లలో పెట్టారు, సామాన్యులను హింసించారు, న్యాయ వ్యవస్థలను కబళించారు. ఇలా ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారు" అని చంద్రబాబు ఆనాటి పరిస్థితులను గుర్తుచేశారు.1975 జూన్ 12న అలహాబాద్ కోర్టు ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చినా, సుప్రీంకోర్టు ఆపద్ధర్మ ప్రభుత్వంగా కొనసాగి ప్రజల వద్దకు వెళ్లవచ్చని సూచించినా నాటి పాలకులు వినకుండా, అహంభావంతో ఎమర్జెన్సీ విధించారని తెలిపారు. జయప్రకాష్ నారాయణ, వాజ్పేయి, అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్ వంటి జాతీయ నాయకులతో పాటు రాష్ట్రానికి చెందిన అనేక మందిని నిర్బంధించారని, బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారని అన్నారు. 1984 ఆగస్టులో ఎన్టీఆర్ అమెరికా వెళ్లినప్పుడు, మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నప్పటికీ ఆయన ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేశారని, అయితే ఎన్టీఆర్ ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోరాడి 30 రోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడం ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు కొనియాడారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ల పాలన కూడా నియంతృత్వానికి నిదర్శనమని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. "పాలన ఎలా ఉండకూడదో చెప్పడానికి ఎమర్జెన్సీ ఒక కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో చెప్పడానికి గత ఐదేళ్ల పాలన మరో కేస్ స్టడీ" అని ఆయన వ్యాఖ్యానించారు. తాను కూడా ఆ పాలనలో బాధితుడినేనని, తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన తాను ఇంతటి దారుణమైన పాలనను ఎన్నడూ చూడలేదని అన్నారు. అన్యాయాలు, అక్రమాలు, అవినీతితో చెలరేగిపోయారని, ప్రశ్నించిన వారి గొంతు నొక్కేశారని ఆరోపించారు. మోసాలు, దాడులు, అక్రమ కేసులు, రౌడీయిజం, ఆస్తులు రాయించుకోవడం వంటి అనేక అరాచకాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ను వేధించి, పిచ్చివాడిగా ముద్రవేసి ఆయన మరణానికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశం 78 ఏళ్ల స్వాతంత్ర్య ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందని చంద్రబాబు అన్నారు. మంచి చెడులను గుర్తుంచుకుని, భవిష్యత్ తరాలకు మంచిని అందించాల్సిన బాధ్యత ప్రజా జీవితంలో ఉన్న తమపై ఉందని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల కోసం పనిచేస్తూ గోరా మరణించారని డాక్టర్ సమరం చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలకు మంచి చెడులను తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై మాట్లాడుతూ, "బీజేపీ, జనసేనలతో కలిసి ముందుకెళు_న్నాం. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం వైపు నడిపిస్తామని చెప్పి ఒక్క ఏడాదిలోనే సుపరిపాలన దిశగా తొలి అడుగు వేశాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కొని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారని ప్రశంసించారు. తనను అభిమానించిన తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ తరం వారికి ఎమర్జెన్సీ గురించి పెద్దగా తెలియకపోవచ్చని, వారంతా చరిత్రను చదువుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ను, మన రాష్ట్రంలో స్వర్ణాంధ్రను సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి: మంత్రి లోకేశ్

జూలై 2 నుంచి 'సుపరిపాలనలో–తొలి అడుగు' ఇంటింటి ప్రచారం
వైసీపీ నేతలు ఇంకా అహంకారంతోనే ఉన్నారని విమర్శ

రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో గొప్ప బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ అని, ఇక్కడ గెలిచినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం ఖాయమైందని ఆయన అన్నారు.గత ప్రభుత్వ హయాంలో మంత్రి కొల్లు రవీంద్రపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఆయన పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ధైర్యంగా నిలబడ్డారని లోకేశ్ ప్రశంసించారు. అదేవిధంగా, మచిలీపట్నంలో అనేక వేధింపులు ఎదుర్కొన్నప్పటికీ, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపునూ అందుకుని, కార్యక్రమాలను విజయవంతం చేసిన కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన తాను, ముందుగా కార్యకర్తలతో సమావేశం కావడానికే ప్రాధాన్యత ఇచ్చానని, ఇకపై నాయకులందరూ నియోజకవర్గ పర్యటనల్లో తొలుత కార్యకర్తలతో సమావేశం కావాలని సూచించారు.ఈ రోజు తాను మచిలీపట్నం వస్తుంటే దారిపొడవునా పోలీసులు పహారా కాస్తున్నారని, గతంలో మనపై అక్రమ కేసులు బనాయించిన వారే ఇప్పుడు సెల్యూట్ కొడుతున్నారంటే అది ప్రజాస్వామ్యం గొప్పతనమని లోకేశ్ అన్నారు. చంద్రబాబు నాయుడిది సాధారణమైన మొండి ధైర్యం కాదని, 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన ఆయన్నే, 2014–19 మధ్య ఆయన కట్టించిన బ్లాక్లోనే అక్రమంగా నిర్బంధించారని గుర్తుచేశారు. జైలు నుంచి చంద్రబాబు పులిలా బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు.అధికారంలో ఉన్నప్పుడు అందరూ గౌరవిస్తారని, అయితే పార్టీ నాయకులు కష్టకాలాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని హితవు పలికారు. పార్టీ కోసం కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్య వంటి వారి త్యాగాలే మనకు ఆదర్శమని పేర్కొన్నారు. "అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడాను. పార్టీ ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు.దేశంలో ఏ పార్టీకీ సాధ్యంకాని విధంగా 94 శాతం సీట్లను కూటమి కైవసం చేసుకుందని లోకేశ్ తెలిపారు. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని, పెద్దఎత్తున కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది నుంచే నిరుద్యోగ భృతిని కూడా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలను గౌరవించాలనేది టీడీపీ నినాదమని, అది మన ఇంట్లోనే మొదలుకావాలని సూచించారు. 50 శాతం పనులు మగవారు, 50 శాతం పనులు ఆడవారు చేయాలనే అంశాన్ని పాఠ్యాంశాల్లో చేర్చామన్నారు.జులై 5న జరిగే మెగా పేరెంట్స్–టీచర్ మీటింగ్లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, ఇప్పటివరకు 2 కోట్ల సిలిండర్లను పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సిడీ మొత్తాన్ని మహిళల ఖాతాల్లో జమచేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధాప్య పింఛను రూ.4 వేలు, దివ్యాంగుల పింఛను రూ.6 వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15 వేల పింఛను అందిస్తున్నామని వివరించారు.కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను జులై 2 నుంచి 'సుపరిపాలనలో–తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తీసుకెళ్లాలని లోకేష్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.
వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగానే మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఇప్పటికీ ప్రజలను, కార్యకర్తలను కలవడం లేదని లోకేశ్ విమర్శించారు. "రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్రూమ్లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం," అని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అహంకారానికి పోకుండా, సౌమ్యంగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. "ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి" అని ఉద్ఘాటించారు.ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని లోకేశ్ తెలిపారు. ఏపీకి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్నారన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించి, మోదీకి కానుకగా అందించామని గుర్తుచేశారు. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని, కూటమిని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పార్టీ అనేవి జోడెద్దుల బండి వంటివని, రెండింటినీ సమన్వయంతో నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని స్పష్టం చేశారు.

# మేఘాలయ తరహా మర్డర్..!

మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్టాంటి సీనే.. బీహార్లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి?
మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్టాంటి సీనే.. బీహార్లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి? ఆమె చేసిన నిర్వాకంతో సభ్య సమాజం షాకయింది. భర్తను గొంతు కోసి చంపింది. అయితే ప్లాన్ అంతా రివర్స్ కావడంతో ఆమెతోపాటు ఆమె ప్రియుడు కటకటాలపాలయ్యారు. అయితే ఎనిమిదేళ్ల వివాహేతర సంబంధం బయటపడటమే ఈ నేరానికి కారణమని పోలీసులు చెబుతున్నారు.బీహార్లోని రోహ్తాస్ జిల్లాలోని డెహ్రీ పట్టణంలో జరిగిన అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపిన వివరాల



ప్రకారం, ఆ మహిళ భర్త ఇటీవలే ఆమెకు వేరే వ్యక్తితో సంబంధం ఉందని గుర్తించాడు. ఆమెను రెడ్హ్యాండెడ్గా పట్టుకుని, వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి.ఘర్షణ, అవమానంగా భావించిన ఆ మహిళ, ఆమె ప్రియుడితో కలిసి తన భర్తను చంపడానికి కుట్ర పన్నారని పోలీసులు తెలిపారు. కోల్కతాలో నివసిస్తున్న ఆమె ప్రియుడు జూన్ 22 రాత్రి తన సహచరుడితో కలిసి డెహ్రీకి తిరిగి వచ్చాడు. ఆ సాయంత్రం, కుటుంబం పడుకున్న తర్వాత, ఆ మహిళ ఇద్దరినీ ఇంట్లోకి అనుమతించింది. తన గదిలో భర్తను గొంతు కోసి చంపిందని పోలీసులు వెల్లడించారు.
ఈ సంఘటన జరిగిన సమయంలో పక్క గదిలో నిద్రిస్తున్న దంపతుల కుమారుడు మేల్కొని పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో ఒకరు పైకప్పు నుండి దూకి తప్పించుకోలేకపోయారు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ముగ్గురు నిందితులు మహిళతోపాటు ఆమె ప్రియుడు, అతని సహచరుడిని సంఘటన స్థలంలో అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపారు.

# రేవంత్‌తో టోనీ బ్లెయిర్ భేటీ

'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' రూపకల్పన, దాని సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఇరు పక్షాల ప్రతినిధులు ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్ను కూడా మార్చుకున్నారు.తాజాగా, ఈ ఒప్పందం, చర్చల కొనసాగింపుగా టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికత పట్ల తన ప్రగాఢమైన అభినందనలు వ్యక్తం చేస్తూ, ఈ లక్ష్య సాధనలో తమ ఇన్స్టిట్యూట్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను బ్లెయిర్ కొనియాడారు.

## స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్.. తీర్పు వెల్లడించిన హైకోర్టు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై హైకోర్టు బుధవారం తుది తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. గత ఏడాది ఫిబ్రవరి 1వ తేదీతో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో పంచాయతీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిసినా ఎన్నికలు జరపడం లేదని నల్గొండ, నిర్మల్, జనగాం, కరీంనగర్ జిల్లాకు చెందిన ఆరుగురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

ఈ పిటిషన్లపై హైకోర్టులో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు పిటిషనర్ల వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ వర్గాలకు రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రకటించడానికి 30 రోజుల గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. 30 రోజుల్లో తన బాధ్యతలను నెరవేర్చి రాష్ట్ర ఎన్నికల సంఘానికి తమ సమ్మతి తెలియజేస్తామని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను నెరవేర్చాక 60 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. అందరి వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు.. రాజకీయవర్గాల్లో ఉత్కంఠకు తెరదించుతూ.. ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు జరపాలని ఆదేశిస్తూ తీర్పు వెల్లడించింది.

## రైతులను మోసం చేసిన రేవంత్: హరీశ్‌రావు



%రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి తక్షణం వారికి క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా, రాయకోడ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ మాజీ ఎంఎల్ఎ క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో హరీశ్‌రావు సమక్షంలో బి ఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని అన్నారు.– పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అబద్ధాల్లో సిఎంతో పోటీపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ 18 నెలల్లో చేసిందేమీ లేదని అన్నారు. కెసిఆర్ కిట్టు , బతుకమ్మ చీరలు, పంచాయతీల్లో ట్రాక్టర్లకు డీజిల్‌కు డబ్బులు నిలిపివేశారని అన్నారు.పోయిన వానకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, పోయిన యాసంగి రైతుబంధు ఎగ్గొట్టారన్నారు. రేవంత్ రెడ్డి 15,000 రైతుబంధు ఇస్తానని చెప్పి 12,000 ఇచ్చినందుకు ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ వాళ్లు చిల్లర ఉపన్యాసాలు ప్రజలు నమ్మరన్నారు. ఓడిపోతామన్న భయంతోనే లోకల్ బాడీ ఎన్నికలు పెట్టడం లేదన్నారు. బనకచర్ల గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 18 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. 50% రుణమాఫీ కూడా పూర్తి చేయలేదని, రుణమాఫీ ఏ ఊర్లో పూర్తిగా జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు బోనస్ ఎగ్గొట్టారని, కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదని ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి దొరకని పరిస్థితి చేశారన్నారు. కనీసం రైతులకు విత్తనాలు సరఫరా చేయడం చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని, అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ నిలదీస్తుందని భయంతో పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉంటే మరో 20 ఏళ్ల దాకా ఆ పార్టీ అధికారంలోకి రాదన్నారు. సర్పంచ్, మండల, జిల్లా పరిషత్తులు గెలిచి అందరం కలసి ఐక్యతతో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ, కడవెరుగు రాజనర్సు, గుండు భూపేష్, పాల సాయిరాం, జాప శ్రీకాంత్ రెడ్డి, లక్కర్సు ప్రభాకర్ వర్మ, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌తో చర్చలకు సిద్ధం: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు.సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్మూకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది.
పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం.
గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది.
పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.

## గాజాలో సాయుధ వాహనం పేలి ఏడుగురు ఇజ్రాయెల్ సైనికుల మృతి

దక్షిణ గాజా నగరం ఖాన్‌యూనిస్‌లో సైనికుల సాయుధ వాహనాన్ని పేల్చివేయడంతో ఏడుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందారు. వాహనానికి అమర్చిన పేలుడు పరికరాన్ని మంగళవారం పేల్చివేయడంతో ఈ సంఘటన జరిగిందని ఇజ్రాయెల్ మిలిటరీ అధికారి బుధవారం తెలిపారు. గాజాలో ఈ సంఘటన ఇజ్రాయెల్ మిలిటరీకి ప్రాణాంతకమైనది. హమాస్‌తో యుద్ధం 2023 అక్టోబర్7న ప్రారంభమైన నాటి నుంచి 860 మంది ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందగా, వీరిలో 400 మంది గాజాలోనే మృతి చెందారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ లో ఉన్న 154 కోట్ల నిధులు విడుదల చేయాలి...



### .కేవీపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి. ఉప్పలి మల్కయ్య. ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సతీష్.....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన దళిత గిరిజన విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ప్రైవేట్ విద్యా అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం పేరుతో 180 ప్రైవేటు స్కూల్ లలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యను అందిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులకు రావలసిన నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ) కమిటీ ల ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగానాయక్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు అందులో చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి 28,000 మరియు హాస్టల్ వసతి కలిగిన విద్యార్థులకు 42 వేల రూపాయలు గతంలో కేటాయించేదని ఇప్పుడు ఆయా డబ్బులు రెండు సంవత్సరాలుగా బకాయి పడటం పెండింగ్ లో ఉండడం వల్ల ఆయా యజమాన్యాలు ఈ సంవత్సరం బెస్ట్ అవైలబుల్ స్కీంకు అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడం కోసం చేస్తున్న ప్రక్రియలో తాము పాల్గొనబోమని నిధులు విడుదల చేస్తే తప్ప మేము విద్యార్థులకు విద్యను అందించలేమని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 154 కోట్ల రూపాయలను విడుదల చేయకపోతే పాఠశాలలో మూసుకునే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాగే ములుగు జిల్లాలో నాలుగు ప్రైవేట్ పాఠశాలల్లో ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం లో ఆయా స్కూల్లో కూడా 346 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని వారికి రావాల్సిన నిధులు రెండు సంవత్సరాలుగా 2 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని ఆయా నిధులను విడుదల చెయ్యాలి రేపు ములుగు జిల్లాలో నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించాలని లేనియెడల ఆయా ప్రక్రియను నిలిపివేయడం వల్ల ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారులి లిరాష్ట్ర ప్రభుత్వం మరియు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖలు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న నిధులు విడుదల చేయాలని ఆయా ప్రజా సంఘాలు కలెక్టర్ ను మరియు సోషల్ వెల్ఫేర్ అధికారులను కోరడం జరిగింది.విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఏర్పడితే విద్యార్థి యువజన సంఘాలుగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో నాయకులు రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన పరిగి తహసీల్దార్ ఆనందరావును వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ పిర్యాదు...



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ :పరిగి మండలం, రంగం పల్లి గ్రామానికి చెందిన 1-00 ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన,ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమార్కులకు కట్టబెట్టిన, అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్న పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు ను వెంటనే సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి పిర్యాదు చెయ్యడం జరిగింది.

ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. మహిపాల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్, బుస్స చెంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, కొత్తూరు చంద్రయ్య,, రైతు సంఘ నాయకులు సుదర్శన్, డివైఫ్ఐ నాయకులు సతీష్ మాట్లాడతూ...

పరిగి మండలం,రంగంపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 146 మొత్తం విస్తీర్ణం :4-17ఎకరాలు కలదు. ఈ భూమి ఖారేజ్ ఖాతా (సర్కారి) భూమి కొంతమంది పేదలు ఖాస్తులో ఉండగా వారిని జీవనదారం కొరకు కొందరికి పాసుబుక్కులు ఇచ్చారు. ఇట్టి భూమి అమ్మడం కొనడం నేరం, కాని మన పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు మాత్రం డబ్బులకు ఆశపడి ప్రభుత్వ భూమిని తేది :09.09.2024 నాడు వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ భూమి మళ్ళీ వేరే వ్యక్తులకు అమ్మడానికి స్లాట్ బుక్ చేసి వేరే వ్యక్తులకు అమ్మడానికి ప్రయత్నించగా ఆ భూమి ప్రభుత్వ భూమి అని ఇది రిజిస్ట్రేషన్ చెయ్యడానికి విలులేదు అని అధికారులు చెప్పారు.ఈ విషయం బాధితులు రాజకీయనాయకులను ,ఇతరులను ఆశ్రహించగా ఈ అక్రమ రిజిస్ట్రేషన్ బండారం బయటపడింది. పహాని రికార్డ్ లో ఈ భూమి స్వబావం 1954-55(ఖస్రా),1955-56(చసాల) ఖరీజఖాతా (సర్కారి) భూమిని పేర్కొనబడినది. అంటే ఇది ప్రభుత్వ భూమి ఈ భూమిని రిజిస్ట్రేషన్ చెయ్యడం చట్టవిరుద్ధం.

రంగం పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 256 విస్తీర్ణం:20-23 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి కలదు.ఈ భూమిలో 15 నెలలుగా చదును చేస్తూ చెట్లు, గుట్టను చదును చేస్తన్న తహసీల్దార్ ఆనంద్ రావు ప్రతి నెల అక్రమార్కుల నుండి వేల రూపాయలు లంచం తీసుకొని ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమార్కుల చేతిలో పెట్టాడు. పర్యావరణన్ని నాశనం కావాడానికి ప్రోత్సహించరు. పరిగి మండలంలో అక్రమ మట్టి వ్యాపారులతో కుమ్మకై రాత్రి,పగలు తేడా లేకుండా మట్టి దందా కొనసాగిస్తూ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాడు

గతంలో ఆనంద్ రావు తహశీల్దార్ గా పని చేసిన దుద్యాల మండలం గౌరారం గ్రామానికి చెందిన ఒక పట్టాదారుడు చనిపోతే అతని కుమారునికి విరసత్ చేయాల్సిన భూమి చేయకుండా లక్షల రూపాయలు తీసుకొని వేరే వ్యక్తులకు పట్టా చేశారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ పిర్యాదు చేసిన అప్పుడు పట్టించుకోలేదు .అందుకే అదే దిమాతో ఈలాంటి అవినీతి ,అక్రమాలకు పాల్పడుతున్నా పరిగి తాహసిల్దార్ పై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా

ప్రజా సంఘాల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రఘురామ్, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల కోసం 'సితారే జమీన్ పర్' ప్రత్యేక ప్రదర్శన





సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఐటీడీఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'వికాసం పాఠశాల'.. అంధులు, మౌనవికులు, చలన వికలాంగులు, ఆటిజం ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన పాఠశాల. ఈ పాఠశాల విద్యార్థులంతా ఒక హృద్యమైన, స్ఫూర్తిదాయకమైన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి శ్రీమతి ఖుష్బూ గుప్తా ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో "సితారే జమీన్ పర్" ప్రేరణాత్మక చిత్రం ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.. ఈ చిత్రం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల మనోభావాలను, సృజనాత్మకతను, వారి లోతైన ప్రపంచాన్ని స్పృశించే విధంగా రూపొందించబడింది.

ఈ చిత్రాన్ని వికాసం పాఠశాల విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ.. 'ఇలాంటి చిత్రాలు సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల మరింత సహానుభూతి, అవగాహనను పెంపొందిస్తాయి. ఇది కేవలం వినోదాత్మక అనుభవం మాత్రమే కాకుండా.. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వంటి ప్రతీ ఒక్కరిలో మానవీయత, అవగాహన, పరస్పర సంభాషణకు దారితీసే మార్గంగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 539 మంది విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల బాలురు, బాలికలు పాల్గొన్నారు. అదనంగా ఆదిలాబాద్ ఏటీడీఓ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఐటీడీఏ ఉట్నూర్ తరఫున ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ ప్రత్యేక అవసరాలు ల విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలియజేశారు.

## గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని తాండూరు పోలీసులు.



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. ఈ సంఘటన బుధవారం జరిగింది. ప్రాథమిక సమాచారం మేరకు తాండూరు పట్టణం ముర్షద్ దర్గా ప్రాంతానికి చెందిన రఫీక్ అనే యువకుడు గంజాయి విక్రయాలు జరుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.ఈ మేరకు బుధవారం తాండూరు పట్టణం విలియమూన్ స్కూల్ సమీపంలో నిందితుడు రఫీక్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 1కిలోన్నర గంజాయి ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు. నిందితుడితో పాటు ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని పోలీస్టేషన్ కు తరలించారు.

ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు నిందితుడు కర్ణాటక రాష్ట్రం నుంచి తీసుకవచ్చి ఇక్కడ విక్రయాలు చేపడుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సమగ్ర దర్యాప్తు జరిపిన తరువాత పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు..రాజకీయ నాయకులతో సమావేశం అయిన వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని కొత్త ఓటర్ కార్డ్ కోసం ఫారం 6 , మార్పులు అయితే ఫారం 8 సమర్పించాలని వికారాబాద్ తహసీల్దార్ తెలిపారు. అలాగే బి ల్ ఏ లను అపాయింట్మెంట్ చేసి జాబితాను వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అధికారి అనిత తహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెసోళ్లు దాడి చేస్తే బాధితులపైనే కేసులు.. మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య



సత్యమేవ జయతే - రామగుండం రామగుండం : రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు తారా స్థాయికి చేరుకున్నాయని, ప్రజల పక్షాన నిలబడి పోరాడి, ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తల పైనే దాడిచేసి, వారిపైనే పోలీసులతో కేసులు నమోదు చేయిస్తూ అరాచకం సృష్టిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంచిర్యాల్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యేలు నడిపల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య ఆరోపించారు. రామగుండం సీపీ కార్యాలయంలో పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

రాష్ట్రం అంతా అదే పరిస్థితి ఉంటే ముఖ్యం గా రామగుండం కమిషనరేట్ పరిధి లోని మంచిర్యాల్ , గోదావరిఖని, పెద్దపల్లి, బెల్లంపల్లి ప్రాంతాల్లో ఈ పరిస్థితి దారుణం గా ఉందన్నారు. మంచిర్యాలలో ఇటీవల అక్కడి ఎంఎల్ఏ ప్రేమ్ సాగర్ రావు ఓ గ్యాంగ్ ను ప్రోత్సహిస్తూ గంజాయి బ్యాచ్ లతో దాడులు చేస్తున్నారని తాజాగా బీఆర్ ఎస్ నాయకులు దగ్గుల మధు పై దాడులు చేసి తల పగుల కొట్టి అతడిపైనే మంచిర్యాల పోలీసులు కేసు నమోదు చేయడం దారుణమన్నారు. అదే విధం గా మంచిర్యాల కు చెందిన గడప రాకేష్, కందుల ప్రశాంత్ ల పై గత వినాయక చవితి సందర్భంగా దాడులు చేసి వారి పైనే అక్రమ కేసులు బనాయించారన్నారు. అదేవిధంగా అక్కడి ఎంఎల్ఏ ప్రేంసాగర్ రావు నేతృత్వం లో ఏజెంట్ లు దాడులు చేస్తూ భూ కబ్జాలు, సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారన్నారు.

దళితులని చూడకుండా సాయి కేసులు నమోదు చేశారని ఆరోపించారు. గతం లో 10 ఏండ్లు అధికారం లో ఉన్న బీఆర్ఎస్ ప్రతిపక్షనాయకుల పై దాడులు చేయలేదని, పైగా ఫ్రెండ్లీ పోలీస్ లతో ప్రజలకు దగ్గరయ్యామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, సోషల్ మీడియా వారియర్ ల పైన కాంగ్రెస్ ఎంఎల్ఏలు, మంత్రుల ప్రోద్బలంతో దాడులు చేస్తే ఊరుకోబోమని, ఎన్ని కేసులైనా భరిస్తామని, దాడుల పై సమగ్ర విచారణ జరుపాలని సీపీ కి ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు మెతుకు దేవరాజు, అచ్చే వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, పాలడుగుల కనకయ్య, కిరణ్ జీ తదితరులు ఉన్నారు.

- పోలీస్ ల అత్యుత్సాహం..

ఓ వైపు పోలీస్ ల అరాచకాల పై బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదుకు వస్తే అక్కడ ఓ ఏసీపీ స్థాయి అధికారి మీడియా పై అత్యుత్సాహం ప్రదర్శించారు. మాజీ మంత్రి, మాజీ ఎంఎల్ఏ లు ఫిర్యాదుకు రాగా మీడియా కు సమాచారం ఇచ్చారు. కాగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అక్కడకు చేరుకున్నారు. అయితే అక్కడే ఉన్న ఓ ఏసీపీ స్థాయి అధికారి మీడియా ను బయటకు పంపించాలని కింది స్థాయి సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. దీంతో మీడియా సిబ్బంది వాదనకు దిగడంతో ఆయన వెనుదిరిగారు. మీడియా సిబ్బంది ఆందోళనకు సిద్ధం కాగా పోలీసులు సముదాయించారు.

## కొడిమ్యాల మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : కొడిమ్యాల మండల కేంద్రంలో జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ను సందర్శించారు. మోడల్ స్కూల్ లో చెత్త ఉండటం పై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెత్తను తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో అక్షరాలను బోర్డు పై రాయించారు. మోడల్ స్కూల్‌లోనే కాకుండా కొడిమ్యాలలోని పలు కాలనీలను సందర్శించి చెత్త ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# సరుకు లేదు.. సబ్జెక్టు లేదు అంతా బూతుపురాణాలే..

## : కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : సీఎం రేవంత్ రెడ్డి వద్ద సరుకు లేదు.. సబ్జెక్టు లేదు.. నోరు తెరిస్తే అంతా బూతు పురాణాలే అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు కోట్ల కోట్లు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ 11 పర్యాయాలు కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంత చేసినా ఏ ఒక్కరోజు రూ.100 కోట్లు పెట్టి సంబరాలు చేయలేదన్నారు.

ఈ ముఖ్యమంత్రి సంబరాలు ఎందుకు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో 511 మంది రైతులను పొట్టన పెట్టుకున్నందుకా, ఇప్పటివరకు రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టినందుకా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు రైతులకు ఎకరాకు రూ.15000 ఇస్తానని చెప్పి రూ.12 వేలకు కుదించి నందుకా ఈ సంబరాలు అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చారాణా మందికి చేసి బారాణా మందికి ఎగ్గొట్టినందుకా, రైతు కూలీలకు ఆత్మీయ భరోసా, కౌలు రైతులకు భూస్వాములకు సమానంగా డబ్బులు ఇస్తానని చెప్పి మోసం చేసినందుకా ఈ సంబరాలు అని మండిపడ్డారు.ఎలక్షన్లకు ముందు రైతులకు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తానని వాగ్దానం చేసి చివరికి సన్నవడ్లకు ఇస్తానని చెప్పి చేతులెత్తేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. 420 వాగ్దానాలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క వాగ్దానం కూడా పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినా ఇప్పటివరకు ఒక్క చెక్‌డ్యాం కూడా కట్టిన దాఖలాలు లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లను కూలిపోతే ఇప్పటివరకు దాన్నిమరమ్మతు చేయలేదన్నారు. ఆయన గురువైన చంద్రబాబుకు గోదారినీలను వదిలేసినందుకు సంబరాలు జరుపుకుంటున్నారని రైతులు అంటున్నారన్నారు.

ఎలక్షన్లకు ముందు రైతులను మభ్యపెట్టి నిండా ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు, రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటు, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన గొప్ప వ్యక్తి అన్నారు. మా కోరుట్ల నియోజకవర్గంలో 50 ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన పట్టించుకునే దిక్కులేరన్నారు. కనీసం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలనైన నడపలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గోదావరి నీళ్లను చంద్రబాబుకు గురుదక్షిణగా ఇచ్చి నందుకు ఈ సంబరాలు నిర్వహించుకుంటున్నారని, రైతులు మిమ్మల్ని చీ కొడుతున్నారని అన్నారు.

సంబరాలు అంటే ప్రజలందరూ ఆనందపడేలా చేసుకోవాలని, కానీ అదే సంబరాలు బూతు పురాణం తప్ప మరేది లేదని అన్నారు. బనకచర్ల పై అసెంబ్లీలో చర్చించి కేసీఆర్ పై చాలెంజ్ విసిరారు. ఇప్పటివరకు ఈ క్యాబినెట్ మంత్రులకు, ముఖ్యమంత్రికి ఆ బనకచర్ల ఎక్కడ ఉందో తెలియదు అన్నారూ. ఒక మంత్రి బనకచర్లను బంక చర్లా అని మాట్లాడుతున్నాడు ఇట్లాంటి వ్యక్తులతో కేసీఆర్ అసెంబ్లీలో చర్చకు రావాలని సవాళ్లు విసురుతున్నారన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును నిర్మించాలన్నారు.

ఈ ప్రాజెక్టుతో భవిష్యత్తు కాలంలో 100 సంవత్సరాల వరకు ఎటువంటి కరువు రాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేకపోవడంతో పాటు రైతులను నిండా ముంచిందన్నారు. దీనికిగాను సీఎం ఒకసారి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావవసంత సురేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఉన్నోనికే ఇందిరమ్మ ఇండ్లా..? మంత్రి వివేక్

## కార్యక్రమంలో ఆరెపల్లి గ్రామస్తులు



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఉన్నోనికే ఇందిరమ్మ ఇల్లు అని, ఒక్క ఇంట్లో ఇద్దరికి, ముగ్గురికి ఇందిరమ్మఇండ్లు ప్రొసీడింగ్స్ వచ్చాయని, మాలాంటి పేదల పరిస్థితి ఏంటని కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు మాజీ సర్పంచులు కొంతమంది పంచాయతీ కార్యదర్శులు డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ వచ్చేలా చేశారని, భీమారం మండల కేంద్రంతోపాటు కాజిపల్లి, ఆరెపల్లి ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన పలువురు ప్రజలు మంత్రి వివేక్ కార్యక్రమంలోనే ఆందోళన చేశారు.

బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో రూ.66 లక్షలతో అదనపు డార్మెంటరీ గదుల నిర్మాణానికి కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శంకుస్థాపన చేసి అనంతరం స్థానిక రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేస్తుండగా.. ఆడపెల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఆందోళన చేశారు. ఉన్నోనికే పైసలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చేశారనీ, ఆందోళన చేయగా అక్కడ ఉన్న పోలీసులు వారిని రైతు వేదిక నుండి బయటకు తీసుకువెళ్లారు. వారు బయట ఆందోళన చేశారు. మంత్రి కార్యక్రమంలోనే కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు.

ఈ కార్యక్రమం అనంతరం అరెపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి దేవేందర్ సర్పంచ్ లేకుండా ప్రొసీడింగ్స్ ఇవ్వడం కుదరదని.. అనగా అక్కడ ప్రజలు ఆయనను నిలదీశారు. మాకు వచ్చిన ప్రొసీడింగ్స్‌లకు సర్పంచ్ పర్మిషన్ ఏంటి అని ప్రశ్నించారు. దీంతో కార్యాలయ సిబ్బంది ప్రొసీడింగ్స్‌లను అందజేశారు. భీమారం ఇంచార్జ్ కార్యదర్శి రవిని సైతం స్థానిక భీమారం ప్రజలు నిలదీశారు. ప్రొసీడింగ్స్‌లను రేపు ఇస్తాం అనటంతో భీమారం గ్రామానికి చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు ఎలా ఇస్తారని.. ఇప్పుడే ఇక్కడ ఇవ్వాలని నిలదీశారు.

కాజిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బండి శేఖర్‌తోపాటు మరో కాంగ్రెస్ నాయకులు షెడం శెట్టి రమేష్‌ను సైతం భీమారం ఎంపీడీవో కార్యాలయంలో నిలదీశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేకూర్తి సత్యారాయణ రెడ్డి, పొడేటి రవి, దర్శనల రమేష్, దుర్గ%శీ% రాజు, జర్పుల రాజ్ కుమార్ నాయక్, ఉష్కమల్ల శ్రీనివాస్, ఉష్కమల్ల పూన్నం చందు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 17న రైల్ రోకో..

## లెఫ్ట్ పార్టీల మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 17న నిర్వహించనున్న రైల్ రోకోకు మద్దతివ్వాలని వామపక్ష పార్టీలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయంలోని ఎంబీ భవన్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అడిక్‌మెట్‌లోని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, జేవీ చలపతి రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె. గోవర్ధన్ తో ఎమ్మెల్సీ కవిత వేర్వేరుగా భేటీ అయ్యారు.

బీసీ రిజర్వేషన్ల పెంపు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏడాదిగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్వహించామని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతితో పాటు బీసీ సంఘాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్‌లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు మరో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిందని కవిత వెల్లడించారు.ఈ బిల్లును పంపి మూడు నెలలవుతున్నా అమలు చేయడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయడం లేదని ఎమ్మెల్సీ మండిపడ్డారు. అందుకే జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని.. ఈ ఆందోళనకు మద్దతునివ్వాలని కమిత లెఫ్ట్ నేతలకు విజ్ఞప్తి చేశారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్’ అమలు కోసం తాము రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామని.. తమ ఉద్యమాలకు తలొగ్గి అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు ఆమోదించినా వాటికి చట్టబద్ధత కల్పించడానికి ఏమాత్రం ప్రయత్నించడం లేదని ఆమె దుయ్యబట్టారు. ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీతో ఒక్కసారి కూడా బీసీ బిల్లుల ఆమోదం కోసం ఒత్తిడి తేలేదని కవిత తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని.. కేంద్రం బీసీ బిల్లు కు ఆమోదముద్ర వేయాలంటే ఉద్యమబాట ఒక్కటే మార్గమని కవిత అన్నారు. అందుకే రైల్ రోకోకు పిలుపునిచ్చామని, తమతో కలిసి వచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి రైల్ రోకో నిర్వహిస్తామని ఆమె లెఫ్ట్ నేతలకు తెలిపారు.

– ఆ విగ్రహాలను గాంధీ భవన్‌కు పంపిస్తాం

అధికారంలో ఉన్నామని ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్లలో కాంగ్రెస్ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తుందని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాలను గౌరవ మర్యాదలతో గాంధీ భవన్‌కు పంపిస్తామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. తెలంగాణ ఉద్యమ ప్రతీకగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేయడం సరికాదని.. అది కాంగ్రెస్ తల్లి అని తాము మొదటి నుంచి చెప్తున్నామని ఈ సందర్భంగా కవిత గుర్తు చేశారు.

# రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి

## చేస్తా.. జగిత్యాల



సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తానని, అటవీ పర్యావరణ అనుమతుల రావడంలో ఆలస్యం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో బుధవారం ఆయా గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.6 లక్షలు, 50మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన రూ.50 లక్షల 5వేల విలవగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర స్థాయి ఉన్నత స్థాయి అటవీ అధికారులు సువర్ణ, త్రినాథ రావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.

అలాగే ఎంపీ అరవింద్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఇరిగేషన్ డీఈ, ఈఈ, రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సెక్రటరీ రవి నాయక్ ఐఏఎస్ ను కలిశానని, త్వరలో స్పష్టత వస్తుందని అన్నారు. రోల్లవాగు పూర్తి కోసం, రైతులకు న్యాయం కోసం కృషి చేస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు. బీర్పూర్ మండలానికి నాణ్యమైన వైద్యం కోసం రూ, 1 కోటి 50 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే బాలికల కోసం కస్తూర్బా గాంధీ విద్యాలయం మంజూరైందని, శాశ్వత భవన నిర్మాణం కోసం త్వరలో నిధుల మంజూరు కు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాలకు మంజూరుకు కృషి చేస్తానన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. గురుకుల విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం కోసం హాస్టల్ లలో డైట్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ రామచందర్ రావు, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో లచ్చాలు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయి



సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : కేసీఆర్ హయాంలోనే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందాయని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య స్పష్టం చేశారు. బసవగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ కార్యకర్తల సమావేశంలో తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతి వనం, ట్రాక్టర్ ట్రాలీ, స్మశాన వాటికలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు, మిషన్ కాకతీయ, ప్రతి ఎకరాకు గోదావరి జలాలను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, తండాకు రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించింది కూడా కేసీఆరేనని తెలిపారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లేదని కడియం కాంగ్రెస్ మాత్రమే ఉందన్నారు. పాత కాంగ్రెస్ క్యాడర్ మొత్తం దూరమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలిపించుకునే స్థితిలో కడియం లేడని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ సూచించిన నిలబెట్టిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్ సత్తాను చాటాలని రాజయ్య పిలుపునిచ్చారు. సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవిలి సంపత్, మాజీ ఎంపీపీ చిట్ల ఉపేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చౌతరపెల్లి శేఖర్, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏదునూరి వీరన్న, దుంబాల భాస్కర్ రెడ్డి, నాయకులు అంతగాల్ల రామచందర్, గండి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా

## చర్యలు తీసుకోవాలి.. కలెక్టర్ సందీప్

## కుమార్ ఝా



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎరువుల సరఫరాపై కంపెనీ ప్రతినిధులతో బుధవారం సమీక్షించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర స్టోరేజీ అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్ లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉందని, రైతులకు ఏ మేర విక్రయం చేశారని, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉందని ఆరా తీశారు. ప్రతీ డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కోరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారని, ప్రతీ షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉందనే వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ నిర్ణయాలతో రియల్ రంగం కుదేలు :

## తెలంగాణ రాష్ట్ర బిల్డర్స్ ఫెడరేషన్ సలహాదారు జక్కా వెంకట్ రెడ్డి



సత్యమేవ జయతే – బోడుప్పల్‌బోడుప్పల్ : తెలంగాణ రాష్ట్ర సర్కార్ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో రియల్ రంగం కుదేలవుతుందని తెలంగాణ రాష్ట్ర బిల్డర్స్ ఫెడరేషన్ సలహాదారు, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత దశాబ్ధకాలంగా పరుగులు పెట్టిన రియల్ ఎస్టేట్ రంగం సర్కార్ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు.

టీఎస్ బీపాస్ విధానంతో గృహ, వాణిజ్య సముదాయాల అనుమతులను సరళీకృతం చేస్తూ నిర్మాణ రంగానికి గత ప్రభుత్వం అండగా నిలిస్తే.. నేటి కాంగ్రెస్ సర్కార్ హైడ్రా పేరుతో రియల్ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. బెంగళూరు, అమరావతి లాంటి ప్రదేశాల్లో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతుంటే హైదరాబాద్‌లో మాత్రం హైడ్రా దెబ్బకు తిరోగమన దిశలో ఉందన్నారు. దిగువ పేద,మధ్యతరగతి ప్రజలు సొంతింటి కలను నిజం చేసుకోవాలంటే హైడ్రా దెబ్బకు హడలిపోతున్నారని అన్నారు.

– చెరువు, కుంటల పరిరక్షణ ఏది..?

నిజం కాలం నుండి చెరువుకుంటలలో పట్టాదారులుగా కొనసాగుతున్న రైతుల నుండి ల్యాండ్ అక్విజేషన్ చేసి వారికి పునరావాసం కల్పించి చెరువుకుంటల బౌండరీలను నిర్ధారించి రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలన్నారు.

– రియల్ రంగానికి ప్రభుత్వం చేయూతనివ్వాలి%ొ

%రాష్ట్ర ప్రగతికి దిక్సూచిగా నిలిచే రియల్ రంగానికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. హైరైజ్ బిల్డింగ్స్, విల్లాల నిర్మాణానికి అనుమతులను సరళీకృతం చేయాలన్నారు. ఉప్పల్ నుండి నారపల్లి వరకు 11.6 కి.మీ ఎక్స్ ప్రెస్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, ప్రతినిధులు మురళి, రమేష్, హరి శంకర్ రెడ్డి, సతీష్, రమేష్ బాబు, రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దానాలను అమలు చేయకుండా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం

సత్యమేవ జయతే - మధిర మధిర : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తూ కాలం గడుపుతుందని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో గురుజాల హనుమంతరావు నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి రైతులను, పేదలను, మహిళలను మాయ మాటలతో మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ మోసపూరిత మాటలతో ఇబ్బందులు పెడుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం రాజీవ్ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టి, ఏ ఒక్కరికి పథకాన్ని మంజూరు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ముడిపెడుతున్నారని విమర్శించారు.

రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు



కూడా 45 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎకరాకు రూ.15 వేలు పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి రూ.12 వేలకే కుదించినట్లు చెప్పారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అందాల్సిన రైతు భరోసాను రెండు సీజన్లకు ఎగ్గొట్టిందని, ఒకసారి కేవలం మూడున్నర ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా చెల్లించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుంట భూమి ఉండి రైతు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు బీమా చెల్లించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతమంది చనిపోయినా బీమా చెల్లించడానికి కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయడం దారుణమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులను తోడ్పాటు అందించామని సంబురాలు చేసుకుంటున్నారా% లేక మోసాలు చేశామని సంబురాలు చేసుకుంటున్నారా అన్న విషయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యుడు మంకెన రమేశ్, మాజీ ఎంపీపీ మునుగోడు రత్నాకర్, గురజాల హనుమంతరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి సత్యనారాయణ, గురుజాల కృష్ణయ్య, పువ్వాల వెంకటేశ్వర్లు, ఎండపల్లి జనార్దన్ రావు, తాతా ప్రసాద్, కొల్లి బాబురావు, సామినేని అప్పారావు, బొగ్గరపు రాంబాబు, రాచబంటి రమేశ్ పాల్గొన్నారు.

# బొగ్గు బూడిదతో పంటలు నాశనం.. చర్యలు తీసుకోవాలని రైతుల వినతి



సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : రోడ్డు నిర్మాణం కోసం ఉపయోగిస్తున్న బొగ్గు బూడిద, డస్ట్‌తో పంటలు నాశనం అవుతున్నాయని నాగపూర్- అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాహకులకు ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన రైతులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మండలంలోని చిన్నబీరవల్లి సమీపంలో రోడ్డు నిర్మాణ పనుల నిర్వహణ కార్యాలయానికి తూటికుంట్ల గ్రామానికి చెందిన రైతులు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు వేమూరి ప్రసాద్ మాట్లాడుతూ% నాగపూర్- అమరావతి రోడ్డు నిర్మాణం కోసం టిప్పర్ల ద్వారా బొగ్గు, బూడిద, డస్ట్‌ను తీసుకొస్తున్నారని తెలిపారు. కేటీపీఎస్‌లో ఉపయోగించిన బొగ్గు ద్వారా వచ్చిన బూడిదను రోడ్డు నిర్మాణం కోసం తీసుకువస్తున్నారని, ఆ బూడిద ఒకేచోట డంపింగ్ చేస్తున్నారని, ఆ సమయంలో సమీప ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలిపారు. మళ్లీ రోడ్డుకు తరలించే సమయంలో బూడిద లేచి పంటలపై పడుతుందన్నారు. దీనివల్ల పంటలు తీవ్రంగా నష్టపోతాయని, ఒకే చోట డంపింగ్ చేయకుండా ఎప్పటికప్పుడు ఆ డస్ట్‌తో పనులు చేసుకోవాలని కోరారు. ఇలా చేస్తే ఇబ్బంది తలెత్తదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సాధినేని వెంకటేశ్వర్లు, తుళ్లూరి లక్ష్మీనరసయ్య, కంచర్ల అచ్చయ్య, ఇటికాల శ్రీనివాసరావు, సాధినేని రాంబాబు, శ్రీనివాసరావు, యంగల కనకయ్య సాధినేని అఖిల్, బాబు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఆగదు.. రిలే నిరాహార దీక్షలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు




సత్యమేవ జయతే - కొల్లాపూర్‌కొల్లాపూర్ : కొల్లాపూర్ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ పరిపూర్ణం రామచందర్, జలకం మద్దిలేటి, సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య, సీపీ నాయుడు, రమణలు అన్నారు. కొల్లాపూర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆ సంఘ నాయకులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ప్రొసీడింగ్ కూడా వచ్చిందన్నారు. కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ చైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, కట్ట శ్రీనివాసులు సురేందర్ రావు, నరేంద్రలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

- కలెక్టర్‌తో మాట్లాడి ప్రొసీడింగ్స్ కూడా ..

దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేత శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ రోజు జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్నారు. తెలంగాణ తెచ్చిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు స్థలాలు ఉండాలన్నారు. మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విలేకరులకు సంబంధించి ఇండ్ల స్థలాల ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సొంతంగా ఐదు లక్షల దాకా ఖర్చు చేసి ఎంతో విలువైన స్థలాలను విలేకరులకు ఇచ్చేందుకు కలెక్టర్‌తో మాట్లాడి ప్రొసీడింగ్స్ కూడా తీసుకొని వచ్చారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు.

బీజేపీ టౌన్ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు మాట్లాడుతూ.. బీజేపీ పట్టణ శాఖ నుంచి జర్నలిస్టులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మా పార్టీ తరుపు నుంచి జర్నలిస్టులకు మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ రోజు ప్రజాస్వామ్యంలో పత్రిక రంగం అన్నది నాలుగో స్తంభం.. ఎక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్నా అది కేవలం ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. ఆశించకుండా వాళ్లు చేస్తున్నటువంటి ఈ యొక్క సేవకు ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు డిమాండ్లకు న్యాయం చేయాలని చెప్పి సందర్భంగా ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

సామాజిక సేవలో ముందున్నటువంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పార్టీ తరపున మద్దతు ఉంటాం ఎప్పుడు కూడా మా మండలం మా పెంట్లవెల్లి మండలం తరఫునుంచి రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇస్తామన్నారు. పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ నాయకులు రాజేష్ , మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాలెం సుధాకర్ నాయుడు, సీనియర్ నాయకులు సుధాకర్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు తమటం సాయి కృష్ణగౌడ్, ఏబీవీపీ నాయకులు భరత్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు బరిగెల సత్యనారాయణ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా ప్రభుత్వం దాడులు : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా అధికార పార్టీ దాడులు చేస్తుందని, బీఆర్ఎస్ నాయకులను రాజకీయాలకు దూరం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా కుట్రలు పన్నుతూ కేసులు పెడుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం చిట్యాలలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చిన్నకాపర్తి మాజీ సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్ గ్రామంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నిర్మించుకున్న పాలీహౌజ్‌ను, గెస్ట్ హౌజ్‌ను రెవెన్యూ అధికారులు పోలీస్ బలగాలతో వచ్చి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మంగళవారం తెల్లవారుజామునే కూల్చివేసినట్లు తెలిపారు. తనకు ఉండాల్సిన భూమిలో తన అక్క లింగమ్మకు సంబంధించి 13 గుంటలు, తనకు సంబంధించిన 7 గుంటల భూమి తక్కువగా ఉందని, సర్వే చేయించి తన భూమి తనకే ఇప్పించాలని గతంలో కలెక్టర్, ఆర్‌డీఓ, తాసీల్దార్‌కు వినతిపత్రాలు సైతం ఇచ్చినట్లు తెలిపారు. బాధితుడికి న్యాయం చేయడం మరిచి బాధితుడి ఆస్తులనే ప్రభుత్వం లాక్కోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

ఈ విషయంపై తాము కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం పక్క వ్యక్తికి పట్టాలేకున్నా 34 గుంటల భూమి ఎక్కువగా ఉందని అది శ్రీనివాస్, తన అక్కకు సంబంధించిన భూమి అని తాసీల్దార్ తెలుపుతున్నాడని కానీ ఆస్తి నష్టం చేయించిన తర్వాత ఈ విషయం చెప్పడం వల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే బాధితుడికి తక్కువగా ఉన్న భూమిని ఇవ్వడంతో పాటు అతని భూమిలో కూల్చివేసిన ఆస్తులకు నష్ట పరిహారం చెల్లించాలని, అలాగే తాసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ఒక్క సమస్య పరిష్కరించకపోయినా విపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో అక్రమ మట్టి తరలింపు జోరుగా సాగుందని, ఓ నాయకుడి ఆధ్వర్యంలో ఈ అక్రమ దందా నడుస్తుందని ఆరోపించారు.

కోర్టు చెప్పే వరకు స్థానిక ఎన్నికలు పెట్టే ధైర్యం ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అమలు చేయని 420 ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని చిరుమర్తి కోరారు. ఈ సమావేశంలో బాధితుడు బోయపల్లి శ్రీను, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పొన్నల లక్ష్మయ్య, కోనేటి యల్లయ్య, జనగాం నర్సింహ్మ, ఆగు అశోక్, కొలను సతీశ్, కందాటి రమేశ్‌రెడ్డి, జిట్ట శేఖర్, జోగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

- తాసీల్దార్ వివరణ

బోయపల్లి శ్రీనుకు నోటీస్ ఇచ్చిన తర్వాతే ప్రభుత్వానికి ఇచ్చిన భూమిలో ఆయన నిర్మాణాలు చేసినందున తొలగించినట్లు చెప్పారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి సంబంధించిన భూమి సర్వే చేసి, హద్దులు ఏర్పాటు చేసినట్లు తాసీల్దార్ కృష్ణ తెలిపారు.

## హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి..




సత్యమేవ జయతే - కోరుట్ల కోరుట్ల : ప్రజలు తమ హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు పిలుపునిచ్చారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో సీపీఐ పట్టణ 11వ మహాసభను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధంలో అమెరికా పాత్ర పై భారత్ తన విధానాన్ని వెల్లడించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు అర్హులకు వెంటనే ఇవ్వాలని తీర్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు మహమ్మద్ మౌలానా, ఎండి ముక్రం, రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, పట్టణ కార్యదర్శి యన్నం రాధ, తిప్పర్తి రమేష్ మ్యాదరి గణేష్ మహమ్మద్ అలీ, చింతకింది గణేష్, అశోక్, దాసరి మనోహర్, జాగిలం భూమయ్య, అందే వంశీకృష్ణ, సమీర్, సాంబార్ మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. ఏసీపీ వెంకటేశ్వర్లు రెడ్డి



సత్యమేవ జయతే - ఆర్మూర్ ఆర్మూర్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏసీపీ వెంకటేశ్వర్లు రెడ్డి, సీడీపీవో భార్గవి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఏసీబీ వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్మూర్ సీడీపీవో భార్గవి హాజరై మాట్లాడుతూ యువత చదువే లక్ష్యంగా పెట్టుకొని ఉన్నత చదువులు చదవాలని కోరారు.

యువత మత్తు సేవించి తమ శరీరాన్ని అనారోగ్యం పాలు చేసుకుంటున్నారన్నారు. యువత మత్తు ముసుగులో పోకుండా విద్యను క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరి తల్లిదండ్రుల పేరుతో పాటు కళాశాలలో పేరును తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ సూపర్వైజర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : ఎస్పీ పి.శబరీష్



సత్యమేవ జయతే - ములుగు ములుగు : వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని ఎస్పీ పి.శబరీష్ అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహన దారులు హెల్మెట్స్ ధరించేలా పోలీసులు స్పెషల్ డ్రైడ్‌లు నిర్వహిస్తున్నారని ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. అలాగే రోడ్డు భద్రత, నియమాలపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో జరిగినటువంటి రోడ్డు ప్రమాదాలను పరిశీలించగా ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే అధిక మరణాలు సంభవించినట్లు గుర్తించామన్నారు.

నిబంధనలు పాటించిన వారికి జరిమానా విధించామని మొత్తంగా 4 రోజులలో 1949 మందికి రూ.3,12,855 జరిమానా విధించినట్లు ఆయన వివరాలను వెల్లడించారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించి విలువైన తమ ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లు జరిమానాల కోసం కాకుండా ప్రజలలో మార్పు కోసమే నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. అదే విధంగా ఈ స్పెషల్ డ్రైవ్ లు మరి కొంతకాలం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఎంజీఎం హాస్పిటల్‌లో పని చేయని ప్రింటర్లు.. పట్టించుకోని అధికారులు




సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : రాష్ట్రంలో వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం, భవిష్యత్తులో సైతం ఇస్తాం అని ఊకదంపుడు ముచ్చట్లు చెబుతున్న ప్రభుత్వం అందుకు అడుగులు మాత్రం వేయడం లేదు. వివరాల్లోకి వెళ్తే..ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స చేయించుకోవడానికి ముందు తమ వివరాలను నమోదు చేసుకొని ఔట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ చీటీ తీసుకోవాల్సి ఉంటుంది. అందులో రోగి బాధపడుతున్న సమస్యకు వైద్యం అందించగల విభాగం పేరు గది నంబరు నమోదు చేసి ఉంటుంది. బుధవారం ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ లోని కంప్యూటర్ ప్రింటర్ పని చేయకపోవడంతో సిబ్బంది చేతి రాత రూపంలో వివరాలను తెల్ల పేపరు పై నమోదు చేసి ఇస్తున్నారు. కంప్యూటర్ ప్రింటర్ లోని క్యాట్రిడ్జ్ పని చేయడం లేదు. సుమారు 500 రూపాయలతో మరమ్మతులు చేస్తే సేవలు సాఫీగా సాగే అవకాశాలు ఉన్నా, వివరాల నమోదు ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తుతున్న అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధిగవున్న మంత్రి కొండా సురేఖ సైతం స్పందించకపోవడం పై రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు : ఎమ్మెల్సీ కవిత

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కేసీఆర్ దమ్మెంతా అన్నది ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ వచ్చింది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అది మరిచిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడడం బాధాకరం అని కవిత అన్నారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ల మొత్తం పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.

ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై అసెంబ్లీలోనే చర్చిద్దామన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడడం అలవాటైంది. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం%ౌ% ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దామన్నారు కవిత. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు అని కవిత పేర్కొన్నారు.

ఇక ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు రాశారు. అబిడ్స్ జీపీవోలో ఎమ్మెల్సీ కవిత, జాగృతి కార్యకర్తలు పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ. 2 వేల పెన్షన్‌ను, రూ. 4 వేలు చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించింది. వికలాంగుల పెన్షన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేలకు పెంచకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీ ఏమైంది..? గ్యారెంటీలపై సోనియా గాంధీ సంకతం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని కవిత పేర్కొన్నారు.




# యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పనిచేయాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్





సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. యువత తమ శక్తియుక్తులను మత్తు పదార్థాలకు అలవాటు పడి వృథా చేసుకోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని కోరారు.

మత్తు పదార్థాల భారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనం అవుతోందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలు, సమాజంలో గౌరవం లేకుండా పోతుందన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు, ఏ ఇతర దేశాలకు కూడా వెళ్లే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందన్నారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్‌డిపిఎస్ చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712670266 కు సమాచారం తెలుపాలన్నారు. అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకతపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేశ్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్ఐ సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ బీజేపీ తోనే సాధ్యం









సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్‌దేశంలో నరేంద్రమోదీ గారి సారథ్యంలో అభివృద్ధి చెందుతుందని బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ అన్నారు. మండలంలోని చాప్ట %ఎ%, సీతారాం తాండలలో బీజేపీ పార్టీ 11 సంవత్సరాలలో చేసిన కార్యక్రమాల సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నరేంద్రమోడీ గారు 11 సంవత్సరాల కాలంలో ఆయుస్మాన్ భారత్ ద్వారా అందరికి నాణ్యమైన వైద్యం పీఎం ఈజీపి, ముద్ర యోజన ద్వారా లోన్లు,గ్రామ సాడక్ ద్వారా గ్రామాలలో రోడ్లు, జాతీయ రహదార్లకి పెద్ద పీఠ వేశారు. స్వచ్ఛ భారత్ ద్వారా పట్టణ, గ్రామాలలో పారిశుధ్యం, ఇల్లు లేని పేదల కోసం పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇండ్ల మంజూరు,అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ అభివృధి పరిచి 4వ స్థానంలో ఉంచారాని అన్నారు. అలాగే పీఎం శ్రీ పథకంకి చాప్ట జిల్లా పరిషత్ స్కూల్ మంజూరు అయిందని ఆ పథకం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని ప్రిన్సిపాల్ నర్సింలు సార్ గారికి సన్మానించారు. పీఎం శ్రీ పథకం ద్వారా చాప్ట జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. పీఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు మేలు జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్, బూత్ అధ్యక్షులు రాంజీ, నావనాథ్,అనిల్, వెంకటేష్ తదితరులు పాలుగోన్నారు

## కాసాల గ్రామ శివారు లో గుర్తుతెలియని శవం లభ్యం..



సత్యమేవ జయతే/హత్నూర:గుర్తుతెలియని మగ శవం లభ్యం మైన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది

ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి

హత్నూర మండల పరిధిలో కాసాల గ్రామ శివారు లోని గల ఇప్పలకుంటలో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం కాలిపోయిన స్థితిలో లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు, మగ వ్యక్తి వయసు సుమారు 20 నుండి 30 సంవత్సరాల వయస్సు ఉన్నట్లు గుర్తించమని తెలిపారు, అదేవిధంగా

మృతుని ఓంటిపై గ్రే కలర్ జీన్స్ ప్యాంటు, కుడి చేతికి వెండి కడియం వేసుకొని ఉన్నట్లు గుర్తించమన్నారు,, ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తించినట్లయితే హత్నూర పోలీస్ స్టేషన్ కి 8712661845,8712656752,8712656730, నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు,ల

## మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం అవగాహన సదస్సు




సత్య మేవ జయతే. మనూర్‌సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యం లో మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నర్సప్ప,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, న్యాలకల్ మండల అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, పాల్గొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం పై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, మాట్లాడుతూ...సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారికి కాపాడవచ్చు అన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంతో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక. సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం. లాంటి చర్యలకు పాల్పడినట్లుగా. ఎవరిలోనైనా ఉపాధ్యాయులు గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా. ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎస్ఐ కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం, పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది సీనియర్ జర్నలిస్టు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి : తుమ్మల వీరారెడ్డి



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, దాన్ని నిరసిస్తూ జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సంఘం నల్లగొండ నియోజకవర్గ విస్తృత సమావేశం నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2025-26 బడ్జెట్‌లో కేంద్రం కార్పొరేట్ విధానాలను అనుగుణంగా కేటాయింపులు చేసిందన్నారు. నూతనంగా సీఐటీయూ నల్లగొండ పట్టణ కన్వీనర్ గా అవుట రవీందర్, నల్లగొండ మండల కన్వీనర్‌గా పోలే సత్యనారాయణ, తిప్పర్తి మండల కన్వీనర్‌గా భీమగాని గణేశ్ తిరిగి ఎన్నికయ్యారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యుడు కె.విజయలక్ష్మి, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్‌రెడ్డి, సలివోజు సైదాచారి, గంజి నాగరాజు, పల్లె నగేశ్, మంత్రాల మంగమ్మ, కత్తుల యాదయ్య, జేరిపోతుల సైదులు, వెంకట్‌రెడ్డి, సాగర్ల మల్లయ్య, ఎర్ర సౌజన్య, పి.సరిత, మిరియాల శ్రీవాణి, పెరిక కృష్ణ, పేర్ల సంజీవ, పందుల లింగయ్య పాల్గొన్నారు.

# మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ చేతుల మీదుగా స్వర్గీయ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మౌర్య విగ్రహావిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ......

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. తెలంగాణ ఉద్యమకారుడు సాయి చందు విగ్రహ పోస్టర్ ను తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 29/06/2025 ఆదివారం రోజు వారి స్వగ్రామం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గం అమరచింతలో సాయి చందు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది కాబట్టి వికారాబాద్ జిల్లాలో ఉన్న సాయి చందు అభిమానులు, తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ విగ్రహావిష్కరణ కోఆర్డినేటర్ సయ్యద్పల్లి రాములు, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, పెద్ది అంజన్న, ఉద్యమకారులు మంచన్ పల్లి సురేష్, మల్లికార్జున్, అనిల్, సుభాష్, కృష్ణ, శీను నాయక్, కిషోర్, నరసింహ, వరుణ్, కృష్ణ మౌర్య, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు..




# పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు**



సంగారెడ్డి జిల్లా సత్యమే జయతి న్యూస్ జూన్ 25:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలో పలు మండలాలను మున్సిపాలిటీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొందని పచ్చటి గ్రామాలను మున్సిపాలీటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని పత్రికా ద్వారా డిమాండ్ చేయడం జరిగింది, పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటే బావుండేదని దళితరత్న ఏర్పుల శ్రీనివాస్ అభిప్రాయపడటం జరిగింది, గ్రామాలల్లో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీల వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హోదాను కొల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాట్లు కోల్పొయే ప్రమాదం ఉందని, నేటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేక సంవత్సరాలుగా చెమటోడ్చి కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని గుట్టలు తవ్వి భూములు చదును చేసుకుని, నేటికీ ఉండడానికి గూడు లేక అనేక సంవత్సరాలుగా రెక్కల గల కష్టం చేసుకుంటూ ప్రభుత్వాల ద్వారా కాస్టులో ఉన్న భూములలో, ఉన్నదాంట్లో సగం అసైన్ ల్యాండ్ కు పట్టాలిస్తూ సన్న చిన్న కారు రైతులుగా గుర్తించి పొజిషన్ ఇవ్వడం జరిగింది, ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు పేదల సంక్షేమాన్ని మరిచి చేతులు దులుపుకొని నేటికీ మిగతా భూములకు పట్టాలు ఇవ్వకుండా, ఆరుకాలం కష్టపడుతూ కుటుంబాలకు జీవనాధారం భూమి అని భూమిని సంరక్షించుకుంటే నేడు నాటినేటి రాష్ట్ర ప్రభుత్వాలు పేదోడి నోట్ల మట్టి కొట్టే విధంగా పరిశ్రమల పేరుతో అసలు భూముల గుంజుకోడానికి ప్రయత్నం చేస్తూ పేదోని కొట్టి పెద్దోడిని జేబు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని, మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అసైన్డ్ భూముల ను కొనుగోలు చేస్తూ కబ్జాలకు పాల్పడుతూ పేదోళ్ల ఉసురుతీస్తూ నిబంధనలకు విరుద్ధంగా రికార్డులు మారుతున్నప్పటికీ తరచూ పలు కథనాలు ప్రత్యక్షంగా పరోక్షంగా పత్రికలలో చానల్లో దర్శనమిస్తున్నప్పటికీ పెద్దోళ్ల మీద చర్యలు లేవు, మరి పేదోడి పైనే ప్రభుత్వ ఆంక్షల? మరి జిహెచ్ఎంసి పేరిట గ్రామీణ ప్రాంత ప్రజల పై నిర్మాణాల విషయంపై ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ నేడు మున్సిపాలిటీగా ప్రకటించి పేదోడిని వాడు మెంబర్గా సర్పంచిగా ఎంపీపీగా జడ్పిటిసిగా స్వచ్ఛందంగా పేదవాడు పోటీచేసి పరిపాలనలో మార్పును సాధించి ప్రజా సంక్షేమం కోసం పనిచేయుటకు వీలు లేకుండా భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును ఉపయోగించుకొని పేదవాడిని పరిపాలన చేపట్టుటకు ఆర్థిక సామాజిక పరిస్థితి సహకరించకుండా కుట్రపూరితంగా ప్రయత్నాలలో భాగమేనని దళిత బహుజన సంఘాల నాయకులు ఆవేదన చెందుతున్నారని, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అభిప్రాయం వ్యక్తం చేస్తుందని అన్నారు ,మున్సిపాలిటీగా పలు మండలాలను మార్చి పలు రకాలుగా అసమానతలు నెలకొనే విధంగా ఉన్నందుకు ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజల అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలని దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మున్సిపాలిటీ ఏర్పాటు నిర్ణయాలను పునర్ పరిశీలన చేసి గ్రామీణ ప్రాంతాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# రోదసీ యాత్రలో శుభాంశు శుక్లా ఎంత సంపాదిస్తారు? ఆసక్తికర విషయాలు



శుభాంశు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి దూసుకెళ్లిన రెండో భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. భారత అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభమయ్యింది. రోదసీలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. శుభాంశు శుక్లా లిసి మరో ముగ్గురు వ్యోమగాములను తీసుకుని యాక్సియం-4 ) నింగిలోకి దూసుకెళ్లింది. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్‌సెంటర్‌లో చేపట్టిన ఫాల్కన్ 9 రాకెట్ ప్రయోగం విజయవంతంగా అంతరిక్షంలోకి వెళ్లింది. కొద్ది క్షణాల తర్వాత రాకెట్ నుంచి క్యాప్సుల్ విడిపోయి ఐఎస్ఎస్ దిశగా ప్రయాణం చేసింది. ఈ ప్రయోగం మే 29న జరగాల్సి ఉన్నప్పటికీ పలు దఫాలుగా వాయిదా వచ్చింది. ఇవాళ మాత్రం అన్ని అడ్డంకులను అధిగమించి ప్రయోగం విజయవంతమయ్యింది. శుభాంశు శుక్లా స్పేస్‌లో అడుగుపెట్టగానే జైహింద్ .. జై భారత్ అన్న సందేశాన్ని పంపించారు. ఈ యాత్రలో ఆయన తన వెంట జాతీయ జెండాను తీసుకెళ్లారు.

అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్‌ను చేపట్టింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ .. ఇస్రో , అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), యూరప్ అంతరిక్ష సంస్థలు ఇందులో కీలకపాత్ర పోషించాయి. శుభాంశు శుక్లాతో పాటు మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ (అమెరికా), స్పెషలిస్టులు టిబర్ కపు (హంగరీ), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ- విస్నియెస్కీ (పోలండ్) రోదసిలోకి వెళ్లారు. ఈ ప్రయోగంలో శుభాంశు మిషన్ పైలట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతరిక్షంలో ఆయన్ను 'శుక్స్'గా పిలుస్తారు.

28 గంటల ప్రయాణం తర్వాత..

28 గంటల ప్రయాణం తర్వాత భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) చేరుకుంటారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) వీరి వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం అవుతుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజుల పాటు ఉంటుంది. పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడినుంచి ముచ్చటిస్తారు.

శుభాంశు శుక్లాకు జీతం ఉంటుందా?

అయితే శుభాంశు శుక్లాకు ఎటువంటి జీతం జతచేయనప్పటికీ, శుక్లా ప్రయాణం భారతదేశ అంతరిక్ష భవిష్యత్తులో అధిక విలువైన పెట్టుబడి. ఇది దేశానికి అధునాతన అంతరిక్ష విమాన శిక్షణ, అంతర్జాతీయ సహకారం, అంతరిక్ష పరిశోధనలకు తన విలువైన సేవలు అందించనున్నారు. ఈ మిషన్‌తో 1984లో అంతరిక్షంలోకి ప్రయాణించిన రాకేష్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన రెండవ భారతీయుడు శుక్లా.

అంతరిక్షంలో ఎన్నో ప్రయోగాలు:

భారత్ గగన్‌యాన్‌కు శుభాంశు అంతరిక్ష యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఐఎస్ఎస్‌లో శుభాంశు.. ఇస్రో తరఫున ఏడు ప్రయోగాలు నిర్వహిస్తారు. దీర్ఘకాల రోదసి యాత్రల సమయంలో పోషకాహారం, జీవనాధార వ్యవస్థల విషయంలో ముందడుగు వేయడానికి ఉద్దేశించిన ప్రయోగం కూడా ఇందులో ఉంది. రోదసీలో ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని శోధిస్తారు. నాసా నిర్వహించే ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో శుభాంశు పాల్గొంటారు. మొత్తం మీద యాక్సియం-4 వ్యోమగాములు 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తారు. తద్వారా ఐఎస్ఎస్‌లో ఒకే మిషన్‌లో అత్యధిక సంఖ్యలో ప్రయోగాలు చేపట్టినట్లవుతుంది.

ఆక్సియం-4 మిషన్ కోసం భారతదేశం రూ.548 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఈ మొత్తం శుక్లా అంతరిక్షంలో నిర్వహిస్తున్న శిక్షణ, లాంచ్ లాజిస్టిక్స్, ప్రయాణం, పరిశోధనలను కవర్ చేస్తుంది. ఈ మిషన్‌లో ఆయన ఉనికిని 2027లో జరగనున్న భారతదేశం యొక్క మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం గగన్‌యాన్ వైపు ఒక మెట్టుగా భావిస్తారు. అయితే భారతదేశంలో వ్యోమగాముల జీతాలు సైనిక గ్రేడ్‌లకు అనుగుణంగా ఉంటాయి. గ్రూప్ కెప్టెన్‌గా,శుభాంశు శుక్లా ఇస్రో జూనియర్ ఉద్యోగుల కంటే ఎక్కువగా సంపాదిస్తారు. కానీ ఇప్పటి వరకు తన తోటి వారికంటే తక్కువే ఉందని తెలుస్తోంది.

# అసలు గంజాయి దొంగలు ఎవరు టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.ఆ డాక్టర్ కు టెస్టులు చేశారా వాహనంలో గంజాయి ఉన్నప్పుడు వీడియో తీశారా.

డాక్టర్ ప్రదీప్ జీవితంతో ఎవరు ఆడుకుంటున్నారు

డాక్టర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు దీని వెనుక పెద్దల హస్తం ఉందా అనుమానం వస్తుంది డాక్టర్లను బద్నాం చేస్తున్నారు పూర్తిగా విచారణ చేసే వరకు ఊరుకోను. డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు

## చౌకైన రైల్వే ఛార్జీలు ఏ దేశంలో ఉన్నాయి? ఎక్కడ అత్యంత ఖరీదైనవి!



భారతదేశంలో దాదాపు 68,000 కి.మీ. పొడవైన రైలు నెట్‌వర్క్ ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రైలు నెట్‌వర్క్. భారతదేశంలో ప్రతిరోజూ 2 కోట్లకు పైగా ప్రజలు రైళ్లలో ప్రయాణిస్తారు. అది కూడా ప్రపంచంలోనే అత్యంత చౌకైన ఛార్జీలకు. భారతదేశంలో జనరల్ క్లాస్‌లో కిలోమీటరుకు..%భారత రైల్వే రైలు ఛార్జీలను పెంచింది. జూలై 1, 2025 నుండి నాన్-ఏసీ మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించేవారు కిలోమీటరుకు 1 పైసా చొప్పున ఎక్కువ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఏసీ క్లాస్ ఛార్జీని కిలోమీటరుకు 2 పైసలు పెంచారు. ప్రపంచంలో ఏ దేశ రైలు టిక్కెట్లు చౌకైనవో, ఏవి అత్యంత ఖరీదైనవో మీకు తెలుసా? ప్రపంచంలోనే అత్యంత చౌకైన రైలు ప్రయాణం భారతదేశంలో అందుబాటులో ఉందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అదే సమయంలో స్విట్జర్లాండ్‌లోని రైళ్ల సగటు ఛార్జీ ప్రపంచంలోనే అత్యధికం.భారతదేశంలో దాదాపు 68,000 కి.మీ. పొడవైన రైలు నెట్‌వర్క్ ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రైలు నెట్‌వర్క్. భారతదేశంలో ప్రతిరోజూ 2 కోట్లకు పైగా ప్రజలు రైళ్లలో ప్రయాణిస్తారు. అది కూడా ప్రపంచంలోనే అత్యంత చౌకైన ఛార్జీలకు. భారతదేశంలో జనరల్ క్లాస్‌లో కిలోమీటరుకు రూ.0.25 నుండి రూ.0.50 వరకు ఉంటుంది. ఎవరైనా ఢిల్లీ నుండి ఆగ్రాకు జనరల్ కోచ్‌లో దాదాపు 200 కిలోమీటర్లు ప్రయాణిస్తే అతను రూ.50 నుండి రూ.70 వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. జపాన్ బుల్లెట్ రైలులో 200 కిలోమీటర్ల ఛార్జీ రూ.2,000 వరకు ఉంటుంది. అదే స్విట్జర్లాండ్‌లో ఇది రూ.2,500 నుండి రూ.3,000 వరకు ఉంటుంది.

భారతదేశంలో జనరల్ కోచ్ సగటు ఛార్జీ కిలోమీటరుకు రూ.0.25 %-% రూ.0.50. చైనాలో ఇది కిలోమీటరుకు రూ.1.5 %-% రూ.3. జపాన్‌లో సగటు ఛార్జీ కిలోమీటరుకు రూ.7 %-% రూ.10. అలాగే స్విట్జర్లాండ్‌లో ఇది కిలోమీటరుకు 10 రూపాయలు. అమెరికాలో చాలా రైళ్లు నడపరు. అయినప్పటికీ సగటు ఛార్జీ కిలోమీటరుకు 5-12 రూపాయలు. రైలు ఛార్జీలు ఖరీదైన దేశాలలో, రైళ్లలో సౌకర్యాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే ప్రయాణం కూడా తక్కువ సమయం తీసుకుంటుందనేది నిజం.ప్రపంచంలోనే అత్యధిక రైలు ఛార్జీలు స్విట్జర్లాండ్‌లో ఉన్నాయి. స్విట్జర్లాండ్‌లోని రైలు ఛార్జీలు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవి. స్విట్జర్లాండ్ రైళ్లు వాటి సేవలు, సమయపాలన, అందమైన మార్గాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. కానీ, వాటిలో ప్రయాణించడానికి కూడా చాలా డబ్బు అవసరం. స్విట్జర్లాండ్‌లోని గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్, బెర్నినా ఎక్స్‌ప్రెస్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్‌లో వన్-వే సెకండ్ క్లాస్ టికెట్ ధర రూ.12,000%-%రూ.17,000 ఉంటుంది. ఈ రైలు తన ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 7%-%8 గంటలు పడుతుంది. స్విట్జర్లాండ్‌లో సుందరమైన రైళ్లే కాదు సాధారణ ఇంటర్‌సిటీ రైళ్లు కూడా చాలా ఖరీదైనవి. జ్యూరిచ్ నుండి జెనీవాకు వన్-వే సెకండ్ క్లాస్ టికెట్ ధర రూ.4,000%-%రూ.8,000 ఉంటుంది. రెండు నగరాల మధ్య దూరం 280 కి.మీ.

## అతి తక్కువ వడ్డీతో హోం లోన్స్ కావాలా? అయితే ఈ బ్యాంక్‌లు అందించే ఆఫర్లు తెలుసుకోండి..

7.5% కంటే తక్కువ వడ్డీ రేటుతో రుణాలు అందించే ఐదు ప్రభుత్వ బ్యాంకుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ వంటి బ్యాంకుల వడ్డీ రేట్లు, ప్రాసెస్ ఫీజులు, ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.%నేటి కాలంలో ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. కానీ భూమి, ఇతర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా మెట్రో నగరాల్లో పని చేసే వ్యక్తులు తమ సంపాదనతో ఇల్లు కొనడం పెద్ద సవాలు. అటువంటి పరిస్థితిలో చాలా మంది గృహ రుణాలను ఆశ్రయిస్తారు. దేశంలోని వివిధ బ్యాంకులు వేర్వేరు వడ్డీ రేట్లకు గృహ రుణాలను అందిస్తాయి కానీ మీరు తక్కువ వడ్డీ రేటుకు రుణం తీసుకోవాలనుకుంటే, ప్రభుత్వ బ్యాంకులు మీకు మంచి ఎంపిక కావచ్చు. ఈ రోజు మనం 7.50 శాతం కంటే తక్కువ వడ్డీ రేటుకు గృహ రుణాలు ఇస్తున్న కొన్ని ప్రభుత్వ బ్యాంకుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మీరు అతి తక్కువ వడ్డీ రేటుకు గృహ రుణం కోసం చూస్తున్నట్లయితే, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మీకు మంచి ఎంపిక. ఈ బ్యాంకులో గృహ రుణం ప్రారంభ వడ్డీ రేటు కేవలం 7.35 శాతం మాత్రమే. అయితే, ఈ రేటు మీ రుణ మొత్తం, రుణ కాలపరిమితి, మీ %జ×దీ×గా% స్కోరుపై ఆధారపడి ఉంటుంది. మీ %జ×దీ×గా% స్కోరు బాగుంటే, మీరు ఇంకా తక్కువ వడ్డీ రేటు పొందవచ్చు. దీనితో పాటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ప్రాసెసింగ్ ఫీజు కూడా చాలా తక్కువ. ఇది 0.25 శాతం నుండి ప్రారంభమవుతుంది, ఇది లోన్ మొత్తాన్ని బట్టి కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. మీరు తక్కువ నెలవారీ %జువీ×%, తక్కువ వడ్డీ రేటుతో లోన్ కోరుకుంటే, మీరు ఈ బ్యాంకును సంప్రదించవచ్చు.గృహ రుణాల విషయంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా వెనుకబడి లేదు. ఈ బ్యాంక్ ప్రారంభ వడ్డీ రేటు కూడా 7.35 శాతం. ఈ బ్యాంక్ తన కస్టమర్లకు రుణ మొత్తం, వారి క్రెడిట్ హిస్టరీ ఆధారంగా ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తుంది. మీ %జ×దీ×గా% స్కోరు 750 కంటే ఎక్కువగా ఉంటే, తక్కువ వడ్డీ రేటుతో రుణం పొందే అవకాశాలు పెరుగుతాయి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కూడా తన కస్టమర్లకు 7.35 శాతం ప్రారంభ వడ్డీ రేటుకు గృహ రుణాలను అందించే ప్రభుత్వ బ్యాంకులలో ఒకటి. ఈ బ్యాంక్ రుణ ప్రక్రియ చాలా సులభం మరియు వేగవంతమైనది, కాబట్టి మీరు రుణ ఆమోదం కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా గృహ రుణాలకు ప్రసిద్ధి చెందిన ప్రభుత్వ బ్యాంకు. దీని ప్రారంభ వడ్డీ రేటు 7.35 శాతం, ఇది తక్కువ వడ్డీ రేటుతో రుణం తీసుకోవాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. యూనియన్ బ్యాంక్ తన కస్టమర్లకు సౌకర్యవంతమైన రుణ ఎంపికలను అందిస్తుంది.

## అబద్ధం




బహుశా ఇప్పుడు అబద్ధం అర్థం మార్చేసుకుంది
ఎవరూ తమ పిల్లలకు హరిశ్చంద్ర పేరు పెట్టడంలేదు
ఒకప్పుడు కనీసం కనబడేదైనా నిజమనిపించేది
మాటలు, చేతలు, దృశ్యాలు
అన్నింటినీ అబద్ధం కమ్మేసింది
వాడో వాగ్దానాన్ని గాల్లో విసురుతాడు
అది గాల్లో ఉండగానే వెనక్కి లాక్కొని వాడే మింగుతాడు
వీడో నిర్మాణాన్నీ కళ్ళముందు రూపుగడతాడు
కలలే కదా!
ధ్వంసమవ్వడానికి సమయమవసరం లేదు
మనుషుల మధ్య
బంధాలవ్వాల్సిన మాటలు
బాధ్యతలవ్వాల్సిన మాటలు
నమ్మకాలవ్వాల్సిన మాటలు
పలచబడి తేలిపోతున్నాయి
మాట బయటకు రాకుండానే
అక్షరాలు కత్తెర్లకు బలవుతున్నాయి
పదాలు అర్థాలను వలిచేసుకొని
విపరీతార్థాల నగత్వంతో ఊరేగుతున్నాయి
మాటకు పూసిన పైపూత
క్షణాల్లో కరిగిపోయినా
నిజం చెప్పులేసుకోవడం
ఓ జీవితకాలం ఆలస్యమవుతోంది
ముక్కలు ముక్కలుగా అతుకులేసుకున్న దృశ్యాలు
నిజాలమీద నిప్పులు పోసి
చలికాసుకుంటున్నాయి
మేకప్పుల కప్పులతో మూసుకుపోయిన శరీరాలు
ఎవరికీ తమ లోపలి దేహాల్ని చూపడంలేదు
నిజం నీడల్లో సేదదీరాల్సిన నువ్వు
అబద్ధపు గాడ్పులే వాసంత సమీరాలనుకోవడమే
అతి పెద్ద విషాదం
ఎవరినైనా నమ్మించడం పెద్ద విషయమేమీ కాదు
కొనసాగించడమే అత్యంత క్లిష్టతరం
ఒక్కసారి నమ్మకం కోల్పోయాక
కట్టుకున్న అబద్ధపు మేడలన్నీ కుప్పకులాల్సిందే !

## గాలి వాన



ఎన్నో కన్నీళ్లు, ఎంతో శ్రమ
ఎరువుగా వేసి పెంచుకున్న కుసుమం
ఒక్క లీకు పురుగుతో
పూయకుండానే నేల రాలింది
పరిమళం మట్టిపొరల్లో బొందపెట్టబడింది
చుట్టూ చెదపురుగులే చేరిపోయి
వ్యవస్థ కాండాన్ని కసిదీరా పీల్చేస్తుంటే
కలలు గిడసబారక ఏం జేస్తాయి?
ప్రతిదీ డబ్బుతోనే కొనగలమనే
అహంకారం వాడిదైతే
ప్రతిదీ అమ్మకానికే పెట్టగలం
అన్న అమాయకత్వం
ఆత్మాభిమానంలేని గొర్రెలదైతే
గెలుపులన్నీ ప్రాణపసలేని
తోలు తిత్తులుగాను
పరీక్షలన్నీ జీవితాల్ని తలకిందులు చేసే
చిత్తు కాగితాల్లానూ మిగిలిపోతాయి
మనుషులెప్పుడో మాయమైపోయి
నోట్ల కట్టల కిందపడి
మరణిస్తున్న నీతి సూత్రాలు
దారప్పోగుల్లా తెగిపోతున్న భవిష్యత్తు కలలు
కొనీ కొనీ వాడు కొండంత
పెరిగిపోతూనే వుంటాడు
అమ్ముకునీ అమ్ముకునీ
నీ ఒంట్లో అవయవాలు కూడా
మిగలని బేరానికి బలై
నువ్వే భూస్థాపితమైపోతావు
ప్రతిదీ అమ్మకపు సరుకైనచోట
జీవితాశల పున్నాగ పూలూ
లీకుల ఈదురుగాలికి
నేలరాలిపోతుంటాయి
ప్రతిదీ కొనగలమనే
ధీమా పరుచుకున్నచోట
మన వ్యక్తిత్వాలతో పాటు
మన ఒంట్లోని అవయవాలు కూడా
అంగడి సరుకులై
మన బతుకులే నిత్యం
ఓడిపోతూ వుంటాయి
అయినా, ఆఖరి ఆశల పూలనూ
నిలువరించగలిగే
ఇంకా కొన్ని పిడికిళ్లు
గాలిలోకి లేచే వున్నాయి
వందగొర్ల్లను తిన్న రాబందు కూడా
క్షణాల్లో రాలిపోయే గాలివానొకటి
రూపుకడుతూనే వుంది

# ప్రపంచ రంగస్థలం









%నాటకం సార్వజనీనం, సర్వకాలీనం. ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళల్లో నాటక కళ ఒకటి. ఒక దేశం ప్రేరణా, ప్రమేయం లేకుండా ఈ నాటక కళ వివిధ దేశాల్లో విడివిడిగా ఎదిగింది. దాదాపుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, మనదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ నాటకం రూపం మారుతుందేగానీ అంతర్లీనంగా దాని మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుంది. అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగా విలసిల్లుతుంది. ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణా రూపం మార్చుకుంటా విశ్వజనీనమైంది. దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టింది. ఈ వేడుకలలో భాగంగా అన్ని దేశాల్లో జరుగుతున్న నాటకాలు, ప్రదర్శనలు ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలనలు జరుపుకుంటారు. సీనియర్ రచయితలు నటులకు, నటీమణులకు సత్కారాలు చేస్తారు.

క్రీ.పూ. ఆరో శతాబ్దానికి ముందే ఈజిప్టులో ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవని తెలుస్తుంది. క్రీ.పూ.900-800లో రాసిన గ్రీకు నాటకాలలో హోమర్ రాసిన ఇలియడ్, ఒడెస్సీ గ్రీకుల మహా గ్రంథాలు, కావ్యాలు ఆధారంగా తీసుకున్నవే అంటారు. గ్రీకు నాటకం పుట్టిందీ, వికసించిందీ ఏథెన్స్‌లోనే. ఇక ఈజిప్టులోని ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవి. వాటిని అబిడోఇస్ పేషన్ ప్లేస్ అని అన్నారు. ఈజిప్టు ప్రజల ఆరాధ్యుడిగా, జనన మరణాలకు అధిపతిగా ఒరిసిస్‌ను భావించేవారు. పేషన్ నాటకాలు ఈ ఒరిసిస్ గౌరవార్థం జరిగే ఉత్సవాలలో ప్రదర్శించేవారు.

**గ్రీకులే ఆద్యులు..**

క్రమంగా గ్రీకులు దేవుళ్ళకు, దేవతలకు మానవరూపం కల్పించుకొనేవారు. వారి చుట్టూ ఎన్నోకథలల్లి అనేకపేర్లతో వారు ఉత్సవాలను, క్రతువులను నిర్వహిస్తుండేవారు. ఆయా క్రతువుల్లో మేక చర్మాన్ని ధరించి, చిందులు వేస్తూ స్తుతి గీతాలను గానం చేస్తూ కథలను వినిపించే వారు. ప్రత్యేకత ఏమంటే..

**అవన్నీ విషాదాంత కథలే..**

నాటక విమర్శకుడు శ్రీనివాస చక్రవర్తి వీటిని భజన బృందాలు అనీ, వారిని కోరస్ అని పిలిచేవారని అన్నారు. ఈ బృందం గానం చేసే గీతాలను డిథిరాంట్స్ అనేవారు. ఈ బృంద నాయకుడు కొరిఫెకస్. ఇతడు మన నాటకాలలో సూత్రధారుడు వంటివాడు. క్రమేణా ఎస్కిలస్, సోఫోక్లిస్, యూరిపిడిస్ అనే ముగ్గురు గ్రీకు విషాదాంత నాటక రచయితలుగా పేరొందారు. ఎస్కిలస్ ఎనభై నాటకాలు రాసినా ప్రస్తుతం ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయట. సోఫోక్లిస్ వందకు పైగా నాటకాలు రాశాడన్నారు. కానీ ఈయనవి కూడా ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయి. నాటక పోటీల్లో సోఫోక్లిస్ ఎస్కిలస్‌ను ఓడించాడు. ఈ పోటీల్లో 18 సార్లు గెలుపొందాడు. సోఫోక్లిస్ వారసుడిగా యురిపిడస్‌ను చెప్తారు. అయినా ప్రవృత్తిరీత్యా సోఫోక్లిస్‌కి పూర్తిగా విరుద్ధ స్వభావం కలవాడు. యురిపిడస్ 92 నాటకాలు రచించగా నాటకపోటీల్లో ఐదుసార్లు బహుమతులు గెలుచుకున్నాడు. ఈ రకంగా గ్రీకులో పుట్టిన నాటకం అన్ని దేశాలలోనూ వ్యాపించి, శాఖోపశాఖలుగా విస్తరిల్లి మానవ జీవితాలలో ఒక భాగంగా రూపు దిద్దుకుంది.

**రోమన్‌లో వినోద క్రీడగా..**

రోమ్ గ్రీసు దేశాన్ని జయించి, పరిపాలన హస్తగతం చేసుకోవటంతో గ్రీకు సంస్కృతి తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గ్రీకు నాటకాల రచనా శైలిని అనుకరిస్తూ రోమన్ పురాణాలు, చారిత్రక ఘట్టాలను ఇతివృత్తంగా స్వీకరించి, నాటక రచనలు చేశారు. రోమన్ రిపబ్లిక్ అవతరించిన తర్వాత ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినోద క్రీడలలో నాటక ప్రదర్శన కూడా ఒకటి. అప్పట్లో రోమన్‌ల భాష లాటిన్. ఆయా నాటకాలు లాటిన్ భాషలోనే రాసేవారు. రోమన్ నాటక రచయితల్లో లివియస్ ఆంద్రోనికస్ పితామహుని లాంటివాడు. ఈయన అనేక గ్రీకు నాటకాలను లాటిన్‌లోకి అనువదించాడు. తరువాత మార్కస్ పాక్యులియస్, సేవియస్, ప్లాటస్, చెప్పుకోదగిన వారు. ప్లాటస్ సుమారు 130 నాటకాలు రాసినట్లు తెలుస్తోంది. వీరిలో (రోమన్ నాటక రచయితల్లో) సెనెకాను చివరి వాడిగా చెప్పుకోవచ్చు. ఈయన నీరో చక్రవర్తికి గురువు. నీరో ఆజ్ఞ శిరసావహించి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతటితో రోమన్‌నాటక రంగం అంతరించింది.

**ఫ్రెంచిలో.. విషాద నాటకాలు..**

లాటిన్ భాష నుంచి ఫ్రెంచ్ భాష ఆవిర్భవించింది. ఫ్రాన్స్ దేశంలోనూ నాటక కళ బాగా అభివృద్ధి చెందింది. ఫ్రెంచ్ నాటక రచయితల్లో పియరీ కార్నియవ్, జీన్‌రేసిన్, మోలియర్, వాల్టేర్, రూసో, ఎమిలీజోలా, మేటర్‌విరు, శామ్యూల్ బెకెట్, యూజినీ ఇయనెస్కో, జీన్‌పాల్ సాత్రే, ఆల్బర్ట్‌కామూ వంటి ప్రఖ్యాత రచయితలు ఫ్రెంచ్ నాటకరంగాన్ని సుసంపన్నం చేశారు. జీన్‌రేసిన్ ఫ్రెంచి నాటకాలు గ్రీకు, రోమన్ విషాద నాటకాలకు ధీటైనవని నిరూపించి, అనంతర రచయితలకు మార్గదర్శకుడ య్యారు. ఈయన రాసిన విషాదాంత నాటకాల్లో ఆంద్రోమాన్, బెరినైన్, ఫెడ్రా ప్రసిద్ధమైన నాటకాలు. ఈయన రాసిన ఫెడ్రా అనే నాటకం మన చిత్రాంగి, సారంగధరుల నాటకాన్ని పోలిన టువంటిది. గ్రీకు నాటకం హిప్పోలిటస్ అనే నాటకం ఈ నాటకానికి ఆధారం. మన ఆంధ్రనాటక పితామహుడు ధర్మవరం రామకృష్ణామాచార్యులు రాసిన విషాద సారంగధరం ఈసమయంలో గుర్తుకురాక తప్పదు. సవితి కొడుకును ప్రేమించిన ఫెడ్రా అనే యువతి కథ ఇది. మొలియర్ ప్రపంచ ప్రసిద్ధ హాస్య నాటకకర్తగా పేరు గడించాడు. ఎమిలీజోలా 'నేచురలిజం'ను అనుసరించి, నాటకాలు రాశారు. తరువాత కాలక్రమంలో జర్మన్, అమెరికా, బ్రిటన్, చైనా, జపాన్, రష్యా దేశాలతో పాటు పోలెండ్, ఐర్లాండ్, దేశాల్లో నాటక రంగం పురోభివృద్ధి చెందింది.

**జర్మనీలో జాతీయ నాటకశాల..**

జర్మనీలో 17వ శతాబ్ది ఉత్తరార్థం వరకు సాంస్కృతిక కార్యకలాపాలకు వేదిక ఏర్పడలేదు. అయినా గ్రీకు, రోమన్ సాంప్రదాయాల పద్ధతిలో నాటకాలు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జర్మనీ దేశపు ప్రసిద్ధ నాటక రచయితల్లో గొట్టోల్డ్ ఎఫ్రయిమ్ లెస్సింగ్ ప్రథముడిగా చెప్పుకోవచ్చు. ఈయన తర్వాత క్రిస్టోఫ్ మార్టిన్ వీలాండ్ చక్కటి భాషలో షేక్స్‌పియర్ రాసిన 22 నాటకాలను జర్మనీలోకి అనువదించాడు. జర్మనీలో 1755లో గోతాలో మొదటి జాతీయ నాటకశాల నిర్మించబడింది. తరువాత అన్ని ముఖ్య పట్టణాల్లో నాటకశాలలు వెలిశాయి. జర్మనీలో గెటే షిల్లర్, ఇఫ్‌లాండ్ మొదలైనవారు జర్మనీ నాటక రంగానికి ఇతోధిక సేవ చేశారు. గెటే నాటకాల్లో ప్రసిద్ధమైనది 'డాక్టర్ ఫాస్ట్'. సృష్టి రహస్యాన్ని ఛేదించడానికి తన ఆత్మను సాతన్‌కు అప్పగించడమే ఈ నాటకంలోని ప్రధానాంశం. నవ సమాజాన్ని దృష్టిలో వుంచుకొని 1907లో స్థాపించిన మ్యూనిచ్ ఆర్ట్ థియేటర్‌లో రంగస్థల నిర్మాణాల్లో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. రీన్‌హార్ట్ జర్మనీలో మరొక ప్రసిద్ధ నటుడు. నాటక ప్రదర్శనలో అన్ని శాఖల మీద పట్టు వుండాలన్నది రీన్‌హార్ట్ విశ్వాసం.

**అమెరికాలో.. ఆర్థర్ మిల్లర్‌తోనే ప్రఖ్యాతి..**

అమెరికాకు స్వాతంత్ర్యం లభించిన తరువాతనే నాటక రంగంలో ఆశారేఖలు ప్రసరించాయి. అమెరికా నాటక రంగానికి ప్రఖ్యాతి తెచ్చిన వారిలో ఆర్థర్‌మిల్లర్, సమకాలిక సమస్యలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన రచయిత. 'ది డెత్ ఆఫ్ ఎ సేల్స్‌మెన్' ఈయనకు సుస్థిర స్థానం సంపాదించి పెట్టింది. కొత్త ఒరవడిని సృష్టించినవారిలో ఎల్మర్‌రైస్, నీల్‌సైమన్ ప్రముఖులు. రైస్ రాసిన 'ఆన్‌ట్రయిల్', సైమన్ మధ్యతరగతి మనస్తత్వాన్ని చిత్రీకరించిన 'ఆడ్‌కపుల్, చాప్టర్‌టు' ఆయనకు పేరు తెచ్చాయి.

**బ్రిటన్‌లో.. షేక్స్‌పియర్ నాటకాలు**

బ్రిటన్‌లో నాటక రంగానికి సేవ చేసినవారిలో ప్రథముడు షేక్స్‌పియర్. ఆయన సృష్టించిన పాత్రలు నేటికీ జనసామాన్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. ఆయన సమకాలీకులు బెన్ జాన్సన్, ఫ్లెచర్. వీరు కూడా నాటక రంగానికి ఎనలేని సేవ చేశారు. బెన్‌జాన్సన్ రాసిన 'వాల్‌పోన్, ది ఆల్ కెమిస్ట్' మొదలైన నాటకాల్లో సుప్రసిద్ధులు. ఈయనను ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించి, ఉపకారవేతనం ఇచ్చింది. సోమర్ సెట్ మామ్ కూడా 19వ శతాబ్దం చివరలో నాటక రచనకు పూనుకున్నాడు. 'లేడీ ఫ్రెడరిక్, మిసెస్‌డాట్' వంటి ఆహ్లాదకర నాటకాలు రచించాడు. 1908లో మామ్ రాసిన నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు. 'ది ఎక్స్‌ప్లోరర్, ది సర్కిల్, ది కాన్‌స్టాంట్ వైఫ్' మొదలైన మామ్ నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు.ఆంగ్ల నాటక రంగంలో ప్రయోగాత్మక నాటకాలు రాసిన వారిలో హెరాల్డ్‌ప్రింటర్ ప్రముఖులు. ఈయన సుమారు 15 నాటకాలు రచించారు. ప్రింటర్ నాటకాలు అబ్బర్డ్ శైలికి చెందినవి. 'ది హౌమ్ కమింగ్, సైలెన్స్, బిట్రేయిల్' మొదలైనవి ముఖ్యమైనవి. ప్రింటర్‌కు 2005లో నోబెల్ బహుమతి లభించింది.

**చైనీస్ లిటిల్ థియేటర్ ఉద్యమం..**

చైనాలో 1280 నుంచి నాటక రంగం అభివృద్ధి చెందింది. ఈనాటికీ చైనాలో 14వ శతాబ్దపు సాంప్రదాయ పద్ధతుల్లోనే నాటకాల్ని ప్రదర్శిస్తున్నారు. అలానే నడుస్తున్నాయి కూడా. 19వ శతాబ్దం రెండో భాగంలో 'పెకింగ్ ఒపెరా' అనే నూతన సంగీత బాణీలో నాటక ప్రదర్శనలు ఆరంభమయ్యాయి. అది ఇప్పటికీ ప్రజాదరణ పొందుతోంది. లిటిల్ థియేటర్ ఉద్యమం 1981 తర్వాత చైనాలో ప్రారంభమైంది. ఇది మన వీధి నాటకాల వంటిది. చైనాలో జింగ్ జియాంగ్, శామ్యూల్ బెకెట్, బెర్టోల్ట్ బ్రెక్ట్ మొదలైనవారు ప్రముఖులు. జియాంగ్ రచనల్లో బెకెట్, బ్రెక్ట్ రచనా పోకడలు కనిపిస్తాయి. అధికార పార్టీ ఈయన రచనలను నిషేధించింది. జియాంగ్ రాసిన 'ది అదర్ షోర్' నాటకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2000లో నోబెల్ బహుమతికి ఎంపిక చేసినా ఆయన నిరాకరించారు.

**జపాన్‌లో మూడురకాల ప్రదర్శనలు..**

జపాన్‌లో జిగాకు, బుగాకు, సరుగాకు అనే మూడు రకాల కళా ప్రదర్శనలు చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. ఇప్పుడు బుగాకు పద్ధతి ప్రదర్శనా రూపమే 'ణో' (ఎన్.ఓ.హెచ్) నాటక ప్రక్రియకు ఆధారం. ఇప్పుడు 'ణో' నాటకాలే ప్రదర్శిస్తున్నారు. 20వ శతాబ్దంలో జపాన్ రంగస్థలంలోకి పాశ్చాత్య నాటకాలు ప్రవేశించాయి. జపాన్‌లోని ఫ్రీ థియేటర్ సొసైటీ షేక్స్‌పియర్, ఇబ్సన్, బెర్నార్డ్ షా మొదలైనవారి నాటకాలను అనువదించి ప్రదర్శిస్తోంది.

**అంతిమంగా స్పృశించేది నాటకమే..**

'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పృశించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ.. ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తరువాత మాత్రమే నాటకాన్ని రచించాలన్నాడు. అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని ఆయన భావన. ప్రపంచ సాహిత్యంలో "మాళవికాగ్నిమిత్రం", "అభిజ్ఞాన శాకుంతలం" వంటి నాటకాల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయిన కాళిదాసు అభిప్రాయం నూటికి నూరుపాళ్ళూ నిజమని ఆధునిక రచయితలు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారు. నాటకానికి అంత శక్తి ఉంది. కాబట్టే, "నాటకం రసాత్మకం కావ్యం" అన్నాడు.

నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను 'చిందు భాగవతము, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట' అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసుకొవచ్చు.

**తెలుగు రాష్ట్రాల్లో..**

ప్రముఖ హాస్య రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం 1889లో నాటక రచన ఆరంభం చేశారు. వీరి నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది. 1891లో "నాగానంద" ఆంధ్రీకరణతో తెలుగు నాటకరంగంలో అడుగుపెట్టిన వేదం వెంకటరాయశాస్త్రి రచించిన "ప్రతాపరుద్రీయం" బహుళ ఖ్యాతి పొందింది. కల్పనా శక్తి రచయితకు సాహిత్య రంగంలో ఎంతటి ఉన్నత స్థానాన్ని అందిస్తుందో ఈ నాటకమే ఉదాహరణ. ఈ నాటకంలో వీరి కల్పిత పాత్రైన యుగంధర మంత్రి చారిత్రక పురుషుడుగా ఆంధ్ర సారస్వతంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. అట్లే పేరిగాడు, విద్యానాథుడు, చెకుము కు శాస్త్రి, ఎల్లి మొదలగు పాత్రలు వీరి రచనా చమత్కారం వలన చిరస్మర ణీయమైన పాత్రలుగా రూపొందారు. సుమారు 138 సంవత్సరాల చరిత్ర కలిగిన సురభి కళాకారులు నేటికీ ఎక్కడ నాటకం ఉందంటే అక్కడికి పెట్టేబేడా సర్దుకుని పొట్ట చేతబట్టుకుని వెళ్లి నాటకం ఆడుతున్నారు. ఎక్కడో ఒక మూలనైనా రంగస్థల కళలను ఆదరించే మారాజులు లేకపోతారా అని వారి ధీమా.

**వ్యవహారిక భాషలో సంచలనం..**

1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892, ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది.

"ప్రతాపరుద్రీయం", "కన్యాశుల్కం" రెండు రాత్రుల రూపకాలు కాగా 1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీనివాసరావుగారు. వీరు అధికంగా చారిత్రక నాటకాలు రచించడంచేత "చారిత్రక నాటక పితామహుడు"గా పేరొందారు. అదేవిధంగా పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం "నర్మదా పురుకుత్సీయము" 1900లో ప్రకటితమైంది.

ముప్పైకి పైగా స్వతంత్ర నాటకాలు రచించిన వీరికి షేక్స్పియర్ ఆదర్శం. వీరి వచన రచన వ్యావహారికానికి దగ్గరగా ఉండే సరళ గ్రాంధికం. వీరి రచనలలో లోకోక్తులు, పలుకుబడులు అధికం. వీరి నాటకాలలో "రాధాకృష్ణ", "పాదుకాపట్టాభిషేకం", "కంఠాభరణము" ప్రసిద్ధమైనవి. "కంఠాభరణము" తెలుగులో పరిపూర్ణమైన స్వతంత్ర స్వతంత్ర ప్రహసనము. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలకూ వ్యాపించాయి.

**పెన్షన్ ఇచ్చి గౌరవించాలి..**

సినిమాకి ముందు నాటకాలకు విపరీతమైన ఆదరణ ఉండేది. విలియం షేక్స్పియర్ వంటి ఆంగ్ల కవులు విషాదానికి, హాస్యం జోడించి రచనలు చేశారు. ప్రస్తుతం నాటకాలు ఒకవైపు ప్రేక్షకుల ఆదరణ లేక, మరోవైపు ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేక ఉనికిని కోల్పోతున్నాయి. కళాకారులు కూడా ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు నాటకాలను ప్రోత్సహించాలి. కళాకారులకు తగిన గౌరవం ఇవ్వాలి. వారికి అధిక మొత్తంలో పెన్షన్ ఇవ్వాలి.

# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం తిన్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

**అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..**

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

**7 నుంచి 9 రకాలు**

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.

**1. అలర్జిక్ ఆస్తమా– ఉబ్బసం**

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ.. ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.



2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%గా%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

**2. అలర్జిక్ రైనైటిస్**

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరిం చడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

**3. అలర్జిక్ సైనసైటిస్**

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

**4. అలర్జిక్ అర్టికేరియా**

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1–2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

**5. అలర్జిక్ కోలైటిస్**

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

**ప్రధాన కారకాలు..**

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం–వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50–60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు–బొద్దింకల విసర్జన వలన 30–40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా–ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

**చికిత్స విధానం**

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50–60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

**యాంటీ ఐజీఈ థెరపీ**

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

**ఔషధాలు**

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

**కరోనా వ్యాక్సిన్ వల్ల**

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.

---

## ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్–6, విటమిన్–12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.

4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.

5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్–%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.

6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.

7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.





## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి – ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.

# ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం..

### ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం..

### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర జిల్లా నేతల హెచ్చరిక.

కొల్లాపూర్ నియోజక వర్గం లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని, పోరాటాలను ఉదృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ, పరిపూర్ణం రామచందర్, జలకంమద్దిలేటి,ఎస్.పి.మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య,సీపీ నాయుడు, రమణలు ప్రభుత్వాన్ని పాలకులను హెచ్చరించారు.

కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం (కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిత్యం) లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆ సంఘ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భం గా సంఘం నాయకులు మాట్లాడుతూ నియోజవర్గం లో జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జర్నలిస్టులకు సర్వే నెంబర్ 72లో ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ప్రోసిడింగ్ కూడా వచ్చిందన్నారు.

కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని వారు ఆవేదనలను వ్యక్తం చేశారు. సమాజ చైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, కట్ట శ్రీనివాసులు సురేందర్ రావు, నరేంద్రలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజు జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్నారు. తెలంగాణ తెచ్చిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు స్థలాలు ఉండాలన్నారు. మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులకు సంబంధించి ఇండ్ల స్థలాల ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సొంతంగా ఐదు లక్షల దాకా ఖర్చు చేసి ఎంతో విలువైన స్థలాలను విలేకరులకు ఇచ్చేందుకు కలెక్టర్ మాట్లాడి ప్రొసీడింగ్లు కూడా తీసుకొని వచ్చారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుంది అన్నారు. బిజెపి టౌన్ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు, కొల్లాపూర్ మండలం మాజీ అధ్యక్షులు తమటం సాయికృష్ణ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలను కొల్లాపూర్ లో ప్రారంభించిన జర్నలిస్టులకు బిజెపి పట్టణ శాఖ నుంచి ప్రత్యేకం గా అభినందనలు తెలియజేశారు . అదేవిధంగా మా పార్టీ తరఫునుంచి జర్నలిస్టులకు మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు.




ఈరోజు ప్రజాస్వామ్యం లో పత్రిక రంగం అన్నది నాలుగో స్తంభం ఏక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్న అది కేవలం ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ యొక్క సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. ఆశించకుండా వాళ్ళు చేస్తున్నటువంటి ఈ యొక్క సేవకు ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు డిమాండ్లకు న్యాయం చేయాలని చెప్పి సందర్భంగా ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సామాజిక సేవ లో ముందున్నటు వంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పార్టీ తరపున మద్దతు ఉంటాం ఎప్పుడు కూడా మా మండలం మా పెంట్లవెల్లి మండలం తరఫునుంచి రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇస్తామన్నారు. పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ నాయకులు రాజేష్ , మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్ లు మాట్లాడారు. ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులు బుధవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని కొల్లాపూర్ఆర్యవైశ్య సంఘం సుదర్శన్ శెట్టి , నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం చైర్మన్ ఆకుతోట శేషయ్య శెట్టి,ఆదివాసి ఉప సర్పంచ్ మల్లయ్య కురువయాదవ సంఘం మేకల రాముడు. టిడిపి ఆటో కమిటీ కన్వీనర్ పాలెం సుధాకర్ నాయుడు, సత్యం, రామకృష్ణ, దేవేందర్ నాయుడు, బరిగల సత్యనారాయణ యాదవ్, ఉరి సుధాకర్ లు సందర్శించి జర్నలిస్టులకు తమ మద్దతును తెలియజేశారు.

కొల్లాపూర్ పెంట్లవెల్లి పెద్దకొత్తపల్లి చిన్నంబావి మండలాలు నుండి వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు టీవీ జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు.

అదే విధం గా వనపర్తి జిల్లా టి డబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జూటూరిరాములు , శ్రీనివాస్ గౌడ్, జాతీయ సంఘం సభ్యులు రమేష్,, రాష్ట్ర సంఘం సభ్యులు పెద్దూరిస్వామి, వనపర్తి జిల్లా నాయకులు వెంకటేష్ , గద్వాల జిల్లా జాతీయ సభ్యులు రంగమోని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టు సభ్యులు పాల్గొని శిబిరాన్ని సందర్శించి వారి సందేశాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షల కార్యక్రమం ను విజయవంతం చేసినందుకు, ఇండ్ల స్థలాల మంజూరి కొరకు ఉద్యమించి నందుకు కొల్లాపూర్ జర్నలిస్ట్ టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర జాతీయ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొల్లాపూర్ లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీవో కు వినతి...

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కొల్లాపూర్ ఆర్డీవో కు జర్నలిస్టులు బుధవారం రోజు వినతి పత్రం ను అందజేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం(మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిత్యం) లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ టి డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ తాలూకా లోని జర్నలిస్టులు బుధవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ఆర్డిఓ కార్యాలయం ముందు బుధవారం రోజు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.

మొదటి రోజు రిలే నిరాహార దీక్షల అనంతరం రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్న జర్నలిస్టులు కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం చేరుకుని గతం లో కొల్లాపూర్ పట్టణం లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా పక్కా గృహ నిర్మాణాల కొరకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కొల్లాపూర్ మండలం చౌట బెట్ల గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 72 లోని ప్రభుత్వ భూములను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ ను కూడా విడుదల చేసి ఉన్నారని అట్టి స్థలం లో కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు ఆర్డీవోకు వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణము,




తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. రామచందర్, యస్.పి. మల్లికార్జున సాగర్, మద్దిలేటి, కురుమయ్య, కారంగి గోవింద్, భాను ప్రకాష్, కేశవులు, రమణ, శివ, పెరుమాళ్ళ స్వామి వనపర్తి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి

### కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్రాష్ట్ర కార్యదర్శి

దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని మక్దూమ్ భవన్ లోని రాజ్ బహదూర్ హాల్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికా




దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## మహిళపై జరుగుతున్న దాడులను అరికట్ట పై మీద




ఈరోజు రంగారెడ్డి జిల్లాలోని కొత్తూరు మండల్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ముందుకు రావాలని వారు మహిళలకు సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితులు తెలియాలని వాటిపై పోరాటాలు చేయాలని మహిళలు ముందుకు సాగాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కొత్తూరు మండల సెక్రెటరీ షకీల్ గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళా కమిటీ ఇంకా బలోపేతం చేయడానికి కృషి చేస్తామని చెప్పడం, మహిళా సమయకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు చెప్పడం,జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కమల గారు పాల్గొన్నారు నూతన కమిటీ బి బి ఫాతిమా ప్రధాన కార్యదర్శి అస్మ అధ్యక్షురాలు తపస్సు సహాయ కార్యదర్శి అస్మ ఉపాధ్యక్షులు జయమ్మ లతో కమిటీ వేయడం జరిగింది

## చేతబడి నెపంతో దాడి చేసి కొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

### డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో కు వినతి




తిమ్మాజిపేట మండలం చేగుంట గ్రామంలో చేతబడి నెపంతో దళిత గడ్డం కృష్ణయ్య పై దాడి చేసి చెప్పులదండ మెడలో వేసి నెత్తిన చెప్పు పెట్టి ఊరేగించి చిత్ర హింసలకు గురిచేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతూ బుధవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ గారికి,కలెక్టరేట్ పరిపాలన అధికారి చంద్రశేఖర్ గారికి దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో బాధితులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొమ్ము భరత్, బండి లక్ష్మీపతి మాట్లాడుతూ ఈ ఘటన అత్యంత అమానవీయం, ఆటవికం, అమానుషం అన్నారు. శనివారం సాయంత్రం ఘటన జరిగితే ఇప్పటికీ ఎలాంటి చర్యలు రెవెన్యూ పోలీస్ యంత్రాంగం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే దోషులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని, అలాగే బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వారికి ఉండడానికి సరైన ఇల్లు లేదు, తినడానికి తిండి లేదు చాలా దాయనీయమైన పరిస్థితిలో ఆ కుటుంబం ఉన్నదని వారికి వస్తు రూపేనా సహాయం చేయాలని, ఆర్థిక సాయం అందించాలని, మెరుగైన వైద్యం ప్రభుత్వ పరంగా అందించాలని, రక్షణ కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని, యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అలాగే మనలా ఇలాంటి సంఘటన జిల్లాలో ఎక్కడ పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తక్షణమే చేగుంట గ్రామంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు ప్రభుత్వ పరంగా అధికారులు పాల్గొని నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. సైన్సు టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో ఎంతో పరిణతి చెందుతున్న ఈ కాలంలో దళితులు బలహీన వర్గాలు మూఢనమ్మకాలు నమ్మి గద్దెలు చెప్పేవారు చెప్పే మాటలు విని ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజినపల్లి మండల కేంద్రంలో రోడ్డు మీద నడి సెంటర్లో గద్దెలు చెపుతూ ఇలాంటి ఘటనలకు తోడ్పాటు ఇస్తున్నారని మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్నారని వాటిని తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వైద్య పరంగా విజ్ఞాన పరంగా జిల్లాలో ఎంతో హాస్పిటల్లో టెక్నాలజీ అభివృద్ధికి చెందిన ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పై ఇప్పటి ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా గ్రామాన్ని బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించకపోవడం విడ్డూరం అన్నారు. ఇప్పటికైనా బాధిత కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థిక సాయం అందించాలని, క్వింటాల్ బియ్యం వస్తురూపేన సహాయం చేయాలని, అలాగే ఇంతటి దారుణానికి వడికట్టి ఆటవిక చర్యకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడు గడ్డం కృష్ణయ్య, అలాగే డి హెచ్ పి ఎస్ నాయకులు ఉషన్, బండి శ్రీను, కృష్ణయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్డు శంకుస్థాపన

శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణకు రేపు 45 కోట్ల రూపాయలతో శంకుస్థాపన..చందానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి.. చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ వరకు ₹45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు రేపు,జూన్ 26, 2025, గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చందానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు స్థానిక ఎమ్మెల్యే శ్రీ అరికెపుడి గాంధీ గారితో కలిసి ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ రహదారి విస్తరణ పనులు పూర్తయితే చందానగర్ డివిజన్ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రయాణం మరింత సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాలనీ వాసులకు రహదారి కష్టాలు తొలగిపోతాయని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు చందానగర్ ప్రాంత ప్రజలకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తుందని ఆమె అన్నారు..

# కులగణనా వెంటనే చేయాలి

## ఎమ్మెల్సీ నెల కంటి సత్యం

మోడీ ప్రభుత్వం 2025లోనే బీసీ కుల జన గణన చేపట్టాలి.రాష్ట్ర బీసీ బిల్లు వెంటనే ఆమోదించాలి. నెల్లికంటి సత్యం ఎంఎల్సీ. బీసీ ఉద్యమాలకు తలోగ్గిన మోడీ ప్రభుత్వం కాలయాపనకు పోకుండా 2025 లోనే జనగణనతో పాటు బీసీ కుల జనగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిసి చట్టాన్ని కేంద్రం వెంటనే ఆమోదించాలనీ నెల్లికంటి సత్యం అన్నారు.రాజ్ బహూదూర్ గౌర్ హాలులో బీసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్సీ సత్యం మాట్లాడుతూ ఈ దేశంలో 1931లో బ్రిటిష్ వారు చేసిన కుల జనగణ తప్ప స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రభుత్వం కూడా బీసీల కుల జనగణన చేపట్టలేదన్నారు ఈ దేశంలో ఉత్పత్తి కులాలైన బీసీలు ఈ దేశాన్ని అన్ని రంగాలలో తమ భుజస్కందాలపై మోస్తున్నారన్నారు .ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బీసీలు నాలుగవ శ్రేణి ప్రజలుగా అగ్రవర్ణపు ఆధిపత్యపార్టీలు గుర్తిస్తున్నాయన్నారు. దేశంలోని పశువులు పక్షులు, జంతువులను లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు బీసీలకు జనగణన ఎందుకు చేపట్టడం లేదన్నారు. నూటికి 60 శాతం గా ఉన్న బీసీలు కడుతున్న పన్నుల మీద ఈ దేశం నడుస్తున్నదన్నారు కానీ విద్యలో ఉద్యోగ అవకాశాలు కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడం దారుణమన్నారు.సకల రంగాల్లో బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి 2025 లోనే బీసీ కుల జనగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు బిల్లు తేవాలన్నారు.అగ్రవర్ణాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి వారికి 10శాతం రిజర్వేషన్ ఇవ్వడం తో మోడీ ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాల పక్షపాతి అని తేలిపోయింది అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదన్నారు కానీ ఎవరు ఎంత శాతం ఉన్నారో లెక్కలు తీసి ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా ఇవ్వాలన్నారు. బీసీల ఓట్లతో అధికారంరావడానికి, నేను కూడా బీసీనే అంటూ మోడీ బీసీలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన



మోడీ ప్రభుత్వం,బీసీల కులగనన చేయడానికి మొదట నిరాకరించినా తర్వాత దిగిరాక తప్పలేదు అన్నారు. బీసీ కుల జన గణను 2028 దాకా సాగదీసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ది పొందడానికి మోడీ ప్రభుత్వం ,బిజెపి పార్టీ కుట్ర చేస్తుందన్నారు. బీసీలకు మంత్రిత్వ శాఖను కూడా మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం అగ్రవర్ణపు ఆధిపత్య ధోరణి తెలియచేస్తుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు చేసిన బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలన్నారు, గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన పెండింగ్ నిధులను, వెంటనే మంజూరు చేయాలన్నారు.కామరెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలన్నారు.. రాష్ట్ర శాసనమండలిలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలని బీసీల తరఫున మాట్లాడుతానన్నారు.రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీ హక్కుల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి కావలసిన సహాయసహకారాలు అందిస్తామన్నారు.ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ జులై 14న అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రధాన మంత్రికి కులజనగణన మీదా దరఖాస్తులు ఇవ్వాలనీ ,సంఘం విస్తరణ,లక్ష సభ్యత్వం చేర్పించడం, జిల్లా మహాసభలు జులై చివరి వరకు,రాష్ట్ర మహాసభలు ఆగస్టు మొదటి వారంలో నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ నేదునూరి రాజమోళి, ఆఫీసు బేరర్లు బొడ్డు పెల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామి,బి బాలయ్య,బత్తిని సదానందం,ప్రమీల, పల్నాటి యాదయ్య,రమేష్ ,బాపు రాజు, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే...




గత 30 ఏళ్లు గా కొల్లాపూర్ పట్టణం లో విలేకరులుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వ పరం గా పక్కా గృహ నిర్మాణాల స్థలాలను పంపిణీ చేయక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల నిర్మాణ స్థలాలు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ తెలంగాణ హాడ్ హాక్ కమిటీ సభ్యులు పాలెం సుధాకర్ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో పనిచేస్తున్న జర్నలిస్టులకు గత 30 ఏళ్లు గా పక్కా గృహ నిర్మాణ స్థలాలను మంజూరు చేయని ప్రభుత్వ నిర్లక్ష్యాలకు నిరసనగా ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ఆర్డీవో కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని జర్నలిస్టులు బుధవారం చేపట్టిన" రిలే నిరాహార దీక్ష" శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి జర్నలిస్టులకు తమ సంఘీ భావము ను తెలియజేశారు.

జర్నలిస్టులకు మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పాలెం సుధాకర్ నాయుడు మాట్లాడుతూ 30 ఏళ్లుగా జర్నలిస్టులు ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నా కొల్లాపూర్ కు 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగిన జూపల్లి కృష్ణారావు విలేకరులకు ప్రభుత్వము నుండి ఇళ్ల స్థలాలు మంజూరు చేయక పోవడం ఆయన అసమర్థతకు నిదర్శనమని సుధాకర్ నాయుడు విమర్శించారు.

జర్నలిస్టులు న్యాయ బద్ధం గా అడుగుతున్న ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం తో పాటు, నూతన అక్రిడేషన్లను జారీ చేయాలని, జర్నలిస్టు కుటుంబ సభ్యుల అందరికీ ఉచితం గా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం, రైల్వే ప్రయాణ సౌకర్య పాసులను ఇవ్వాలని కొల్లాపూర్ లో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రభుత్వ పరం గా స్థలము ను కేటాయిస్తూ , ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని ప్రభుత్వమే చేపట్టి నిర్మించాలని సుధాకర్ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు పాలెం సుధాకర్ నాయుడు తో పాటు కొల్లాపూర్ తాలూకా సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వి. సుధాకర్, కొల్లాపూర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బరిగెల సత్యనారాయణ యాదవ్, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, పాన్గల్ మండలం అధ్యక్షులు దేవేంద్ర నాయుడు, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు కొనమోని సత్యనారాయణ లు కొల్లాపూర్ తాలూకా తెలుగుదేశం పార్టీ తరఫున సంఘీభావం ను తెలియజేశారు.

## : రాఘవేంద్ర కాలనీలో స్ట్రాం వాటర్, డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన: కార్పొరేటర్



స్ట్రాం వాటర్ పైప్ లైన్ పనులు చేస్తున్నప్పుడు కాలనీ వాసుల డ్రైనేజ్ పైప్ లైన్లు అన్ని పాడైపోయాయని వాటి మరమ్మత్తులు ఆపేసారని కాలనీవాసులు కార్పొరేటర్ పవన్ కుమార్ కి తెలియజేయడంతో వారు వెంటనే రాఘవేంద్ర కాలనీకి వెళ్లి జిహెచ్ఎంసి ఏఈ షరీఫ్ జలమండలి ఏఈ శ్రవంతి రెడ్డి పిలిపించి సమస్యలను పరిశీలించారు. స్ట్రాం వాటర్ పైపు లైన్ పనులు పూర్తి అయిన వెంటనే జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులు సమన్వయంతో పగిలిపోయినటువంటి డ్రైనేజ్ పైప్ లైన్లు వెంటనే మరమ్మత్తులు చేసేలా చూడాలని కార్పొరేటర్ వారికి తెలియజేశారు. కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకోకుండా మరమ్మత్తు పనులను చేయాలని అధికారులకు సూచించారు., ఈ పర్యటనలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దయాకర్, కాలనీ వాసులు యాదయ్య, సంజీవ్ గౌడ్, రాందాస్, నాయకులు సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు దంతాల స్మగ్లింగ్ గుట్టురట్టు లి




ఎల్బీనగర్, ఎస్ ఓ టి హయత్ నగర్ అటవీ శాఖ అధికారులు ఏనుగు దంతాలను స్మగ్లింగ్ చేస్తున్న స్మగ్లర్ రేకులకుంట ప్రసాద్ ని పట్టుకున్నారు. అతడి వద్దనుండి కోట్ల విలువచేసే రెండు ఏనుగు దంతాలు ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. శేషాచలం అడవిలో నుండి ఏనుగు దంతాలు తీసుకువచ్చి హైదరాబాద్ నగరంలో అమ్మే ప్రయత్నంలో దొరికిపోయినట్లు పోలీసులు తెలిపారు. రాచకొండ సి పి సుధీర్ బాబు నేతృతత్వంలో బృందం ఈ కేసును చేదించింది.

## ఇజ్జత్ నగర్. శ్రీ శ్రీ నల్ల పోచమ్మ. విగ్రహావం ధ్వంసం చేసినా వారిని కఠినంగా శిక్షించండి.. గుడి కమిటీ సభ్యులు


Telangana State Police Department

Reception Centre Acknowledgement

Police Station : Madhapur District : Cyberabad
Acknowledgment Number : CYB/MDPUR_CYB/250625/03587
Date & Time of Submission : 25-06-2025 11:19
Applicant Name : K Venkata swamy Service Name : Petition
Applicant Contact No : 7386342999 Sub Service : Crime Petition

Issue Authority
Name : NENAVATH RAHUL
Rank : PC

Contact the Below Officers for any Assistance
Office Number Mobile Number
SHO :




తేదీ24-6-25 మంగళవారం రోజున. రాత్రి సమయంలో. ఇజ్జత్ నగర్ కాలనీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ. విగ్రహాన్ని. ధ్వంసం చేసి. వేరే విగ్రహాన్ని పెట్టిన దుండగులు.. గుడి కమిటీ సభ్యులు మాదాపూర్ పిఎస్ లో. కంప్లైంట్ చేయగా. ఇద్దరినీ అరెస్ట్ చేసినారు పోలీసులు.. . ధ్వంసం చేసిన. అగ్రకులాలకు చెందిన. శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి లాను అడగగా . గత 30 సంవత్సరాల క్రితం దళితులు ప్రతిష్ట చేసిన విగ్రహం ఉండకూడదని ఆలోచనతో. విగ్రహానికి ధ్వంసం చేసి. కొత్త విగ్రహాన్ని. పెట్టినాము అని సమాధానం చెప్పినారు. వీరిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని. మాదాపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక దళిత లు బీసీ ఎస్సీ ఎస్టీలు కంప్లైంట్ చేసి నారు.
సానుకూలంగా స్పందించిన పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి. విచారణ చేస్తూ ఉన్నారు.
దళితులు ప్రతిష్ట చేసిన అనే....నేపంతో. అమ్మవారి గుడినిలో విగ్రహాన్ని తొలగించిన. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బస్తీ వాసులు కోరుతున్నారు..

## మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల సమస్యల పై బి ఆర్ ఎస్ బడి బాట కార్యక్రమం.

శేరిలింగంపల్లి తెలుగు నాడు: హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ



పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యల పై బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్ కుమార్, రంగారెడ్డి జిల్లా కో బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ ఎ దుర్గా ప్రసాద్, జె కిరణ్, వై. రాజు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ వి ఇంచార్జీ వై రాజు స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు హఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి బి.సి సెల్ అధ్యక్షులు ముద్దంగుల మల్లేష్ ల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ను నిర్వహించారు పాఠశాల లలో ఉన్నటువంటి సమస్యలను, విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ వై. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాలలోకి వరద నీరు రాకుండా ప్రధాన గేట్ వద్ద డ్రైనేజ్ మ్యాన్ హెూల్ ఏర్పాటు చేయాలని వారికి ముఖ్యంగా వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లకు తెలియజేశారు. మెయిన్ గేట్ నుండి లోపలి వరకు ఒక ర్యాంపు ను తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని వాలా హరీష్ రావు స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని బి ఆర్ ఎస్ వి విభాగం తో పాటు వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లు ఈ సందర్భంగా తెలిపారు.

## నూతన సీఐ మహేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన: ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్

) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డిని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి




ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... శాంతి భద్రతలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు భరత్ రెడ్డి, శేఖర్, లింగం నియోజకవర్గం (ఎన్ యస్ యు ఐ) కార్యదర్శి బోడ విజయ్, గ్రామ అధ్యక్షులు కోడూరి పాండు పి.ప్రభు, కే యాదగిరి, పాల్గొన్నారు

# ఉద్యమంలా..ఉద్యోగం!



ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది.

ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది. తెలంగాణలో ఆ మహాదాన మహోద్యమ సారథి, 'జీవన్‌దాన్' ఇన్‌చార్జి.. ప్రొఫెసర్ జి.స్వర్ణలత. ఆమె నేతృత్వంలో ఆ ప్రాజెక్ట్ దేశానికే పాఠాలు నేర్పుతున్నది. ఎందుకంటే, గత ఏడాది దేశవ్యాప్తంగా ఇరవైనాలుగు శాతం అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు మన దగ్గరే జరిగాయి. 'ఈ మార్పు ఏ ఒక్కరితోనో సాధ్యం కాలేదు, సమష్టి కృషి ఫలితం' **అంటున్నారు స్వర్ణలత..**

జీవన్‌దాన్ బాధ్యతలు స్వీకరించే సమయానికి నా వయసు ముప్పై. నెఫ్రాలజీ డిపార్ట్ మెంట్‌లో పదేండ్ల నుంచీ పనిచేస్తున్నా. నిమ్స్‌లో నా కంటే సీనియర్లు చాలామందే ఉన్నా.. నన్నే ఎందుకు ఎంపిక చేశారో అర్థం కాలేదు. కానీ ఆనందంగా అనిపించింది. నేను చిన్నప్పటి నుంచీ చాలా చురుకు. నాన్న మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసేవారు. మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారు. ఆయనకు రెండేండ్లకు ఒకసారి బదిలీ అయ్యేది. అలా తరచూ స్కూల్ మారేదాన్ని. ఎక్కడున్నా తెల్లవారుజామునే నిద్రలేచేవాళ్లం. కంటోన్మెంట్ ఏరియాలో వాకింగ్ వెళ్లేవాళ్లం.

ట్రైనీ సైనికులతో కలిసి వ్యాయామం చేసేవాళ్లం. అందులోనూ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతోపాటు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా జరిగేవి. నాకు గణితం అంటే ఇష్టం. కానీ, ఇంట్లో ఒకరు డాక్టర్ కావాలని నాన్న కోరిక. ఆయన మాట కాదనలేక.. నా ఇష్టాన్ని వదులుకోలేక మధ్యేమార్గంగా ఎంబైపీసీ తీసుకున్నాను. తిరుపతి కేంద్రీయ విద్యాలయలో ఆడుతూ పాడుతూ చదివాను. అయినా, ఎంసెట్‌లో 213వ ర్యాంక్ సాధించాను. మెడిసిన్ తర్వాత నిమ్స్‌లో ఉద్యోగం వచ్చింది. శ్రీనగర్ నుంచి వైజాగ్ వరకు సాగిన నా ప్రయాణం చివరికి హైదరాబాద్‌లో స్థిరపడింది.

**రిస్క్ మేనేజ్‌మెంట్**

అవయవదానం సాధారణ చికిత్సలకు భిన్నమైంది. రిస్క్‌తో కూడిన వ్యవహారం. చిన్నా చితకా సర్జరీల్లా నిమిషాల్లో ముగిసిపోదు. గంటలపాటు నిర్విరామంగా పని చేయాలి. బ్రెయిన్ డెత్ కేసులు అర్ధరాత్రే ఎక్కువగా వస్తుంటాయి. ఆ సమయంలో ఉన్నచోటి నుంచే పని నడిపించాలి. అవయవదాన ప్రతిజ్ఞ చేసిన వాళ్లు బ్రెయిన్ డెత్ వల్ల చనిపోతే.. వారి అవయవాలను అవసరమైన వారికి మార్చడం మాత్రమే అవయవదానమని చాలామంది అనుకుంటారు. ఇది నిజమే. కాకపోతే, ఇందులో ఎంతోమంది భాగస్వామ్యం ఉంటుంది. పోలీసు కేసులు, ఫోరెన్సిక్ వ్యవహారాలు పర్యవేక్షించడం, బంధువులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవయవాలు అవసరమైన రోగులను గుర్తించడం, వాళ్లను రప్పించడం, ఎవరికి సరిపోతుందో నిర్ధారించడం.. అన్నీ కొద్ది గంటల్లోనే జరిగిపోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇది యుద్ధం లాంటిదే. అందుకేనేమో, మిలటరీ క్రమశిక్షణ మధ్య పెరిగిన నాకు బాధ్యతలు అప్పగించారు.

**ప్రతిక్షణం అమూల్యమే**

అవయవదానం కోసం హాస్పిటల్స్‌ను ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఏదైనా దవాఖానలో బ్రెయిన్‌డెత్ జరిగినప్పుడు ఆ సమాచారం మాకు అందిస్తే.. వెంటనే డాక్టర్లు, హాస్పిటల్ నిర్వాహకులు, పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, పేషెంట్ బంధువులతో సంప్రదింపులు మొదలుపెడతాం. అవయవదానం కోసం పేర్లు నమోదు చేసుకున్న వాళ్లలో వెయిటింగ్ లిస్ట్ ఆధారంగా పేషెంట్లకు సమాచారం పంపిస్తాం. బ్రెయిన్ డెత్‌ను నిపుణులు మాత్రమే నిర్ధారించాలి. ఈ పనులన్నీ మేం స్వయంగా పర్యవేక్షిస్తాం. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తాం. అవగాహనారాహిత్యం, అపోహలు.. కారణం ఏమైనా కావచ్చు. చాలామంది ఓ పట్టాన ఆమోదించరు. మేం ఓపిగ్గా ఒప్పిస్తాం. ఆ నిర్ణయం వల్ల ఎంత ఉపకారం జరుగుతుందో వివరిస్తాం. కుటుంబ సభ్యుల ఆమోదంతో సగం పని పూర్తయినట్టే. ఇప్పుడు, కీలక భాగాలను అవయవ మార్పిడి చేసే దవాఖానకు తరలించాల్సి ఉంటుంది. గంటల వ్యవధిలో ఆపరేషన్ పూర్తిచేయాలి. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రించి సకాలంలో, సజావుగా అవయవాలను తరలిస్తాం. అదే సమయంలో పేషెంట్లను సిద్ధం చేస్తాం. ఎవరికీ అన్యాయం జరగకుండా.. వెయిటింగ్ లిస్టులో ఉన్న మొదటి ముగ్గురినీ పిలిపిస్తాం. ఆ అవయవం ఎవరికి సరిపోతుందన్నది డాక్టర్లు నిర్ధారిస్తారు. చనిపోయిన వ్యక్తి రక్తం, అవయవ స్వీకర్త రక్తం కలుస్తాయోలేదో పరీక్షిస్తారు. ఇద్దరి వయసులూ కొంత దగ్గరగా ఉంటే మరీ మంచిది. అవయవాల పరిమాణం కూడా సమంగానే ఉండాలి. అన్నీ తనిఖీ చేసుకున్న తర్వాత, ఆరు గంటల్లో ఆపరేషన్ పూర్తి చేయాలి. అందుకే నేను దీన్ని ఉద్యోగమని అనుకోను. ఉద్యమంలా భావిస్తాను.

**తెలంగాణ బెస్ట్**

అవయవదాన ఉద్యమంలో తెలంగాణ మొదటి నుంచీ రోల్ మోడల్‌గా నిలుస్తున్నది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఓ పోర్టల్ నిర్వహిస్తున్నాం. పక్షపాతం లేకుండాసేవలు అందించేందుకు తెలంగాణ వైద్య-ఆరోగ్యశాఖ ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించింది. ఈ సాంకేతికత బ్లడ్ గ్రూప్, అవయవ పరిమాణం, వయసు.. మొదలైనవి లెక్కగట్టి స్వీకర్తను ఎంపిక చేస్తుంది.

అంతర్జాతీయంగా చూస్తే.. అవయవ దానంలో అమెరికా, యూరప్ ఆదర్శంగా నిలుస్తున్నాయి. అమెరికా చట్టాల ప్రకారం.. జీవన్మృతదేహంపై ప్రభుత్వానికే అధికారం ఉంటుంది. అవయవదానానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదు. యూరప్ దేశాల్లో కూడా ఇదే విధానం ఉంది. కాకపోతే, ఆ వ్యక్తి బతికున్నప్పుడు 'నా అవయవాలు ఎవరికీ ఇవ్వవద్దు' అని ప్రమాణపత్రం సమర్పించి ఉంటే మాత్రం మినహాయింపు ఇస్తారు. మన దేశంలో దీనికి విరుద్ధంగా.. బతికి ఉన్నపుడు అవయవదానం చేస్తామని ప్రమాణ పత్రం ఇచ్చిన వాళ్ల అవయవాలను మాత్రమే స్వీకరించాలి. అది కూడా కుటుంబం ఒప్పుకొంటేనే. ఇన్ని అడ్డంకులు దాటడం కత్తి మీద సామే. మన దగ్గర రెండు లక్షల మంది అవయవదాన ప్రమాణ పత్రాలు ఇచ్చారు. అవయవాల కోసం దరఖాస్తు చేసుకున్న రోగులు మూడువేల మంది వరకూ ఉన్నారు. అవయవ మార్పిడిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉండటం గర్వకారణం.

# చెప్పండి.. నోరు విప్పండి!

సెక్స్.. మనదేశంలో అచ్చమైన బూతుపదం. పిల్లల ముందు పలకడానికి కూడా ఇష్టపడం. కానీ, పోర్నోగ్రఫీ చూసేవాళ్ల సంఖ్య మాత్రం ఇక్కడే ఎక్కువ. అత్యాచారాలు, పసిపిల్లల మీద పాశవిక దాడులూ అధికమే. కారణం? లైంగిక విద్య లేకపోవడమే అంటారు సెక్స్ ఎడ్యుకేటర్ అంజూ కిష్. పిల్లలకు చెప్పాల్సిన వయసులో, చెప్పాల్సిన విషయాలు చెప్పకపోవడం అనేక విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 'అన్‌టబూ' అనే సంస్థను ఏర్పాటుచేసి, బాల్యానికి అవగాహన కల్పిస్తున్నారు.తోటి పిల్లలతో ఆడుకుంటూ ఏదో అనకూడని మాట అన్నాడనే కోపంతో మంజుల తన కొడుకును ఎడాపెడా వాయించేసింది. కొద్ది సేపటి తర్వాత 'పాపం చిన్న పిల్లాడు. వాడికేం తెలుసు. నేనే తొందరపడి కొట్టేశాను' అంటూ బాధపడిపోయింది.కావ్యకు పదేండ్ల కూతురు ఉంది. స్కూల్లో చాలా చురుకు. కాకపోతే ఈ మధ్య బడికి వెళ్లాలంటేనే భయపడిపోతున్నది. ఏమైందని ఆరా తీస్తే.. టీచర్ కొట్టిందని చెప్పింది. స్కూల్‌కు వెళ్లి ఎందుకు కొట్టారని నిలదీస్తే.. పిల్లలను నిక్‌నేమ్‌లతో పిలుస్తున్నదని టీచర్ ఫిర్యాదు చేసింది. అందులో తప్పేముందని కావ్య ప్రశ్నించింది. కానీ, అవన్నీ అసభ్యమైన పదాలే! కావ్య మైండ్ బ్లాంక్ అయిపోయింది. '..పై రెండు సందర్భాల్లోనూ తప్పు పిల్లలది కాదు. వారికి సరైన అవగాహన కల్పించని తల్లిదండ్రులు, టీచర్లదే' అంటారు అంజు కిష్. బూతులు మాట్లాడకూడదు అని పిల్లలకు బుద్ధులు చెప్తారు. కానీ, వాటిని బూతు పదాలని ఎందుకంటారు? దేని అర్థం ఏమిటి? అని మాత్రం విడమరచి చెప్పరు. అంతేకాదు.. చిన్నపిల్లల జననాంగాలకు నిక్‌నేమ్‌లు, పెట్ నేమ్‌లు పెట్టి పిలవడం, పిల్లలకు కూడా అలాగే అలవాటు చేయడం వల్ల.. అదే అసలు పేరేమో అనుకొని.. ఎక్కడ పడితే అక్కడ మాట్లాడేస్తుంటారు. ఇది సరికాదు. చిన్న వయసు నుంచే సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఇవన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. సరైన పదజాలాన్ని పరిచయం చేయాలి. అంజు చెప్పేదీ ఇదే.

**మనం కాక ఇంకెవరు?**

'టీవీలో ఏదైనా ప్రోగ్రామ్ చూసేటప్పుడు అశ్లీల సన్నివేశాలు, డైలాగులు వస్తే.. పిల్లలు చూడొద్దనే ఉద్దేశంతో వెంటనే ఛానల్ మార్చేస్తుంటారు. చూస్తే చెడిపోతారని భయం. నిజానికి, కట్టడి చేయాలనుకున్న ప్రతిసారీ వాళ్లకు మరింత ఆసక్తి పెరుగుతుంది. మనం ఒక మార్గం మూసేస్తే, వాళ్లు ఇంకో మార్గంలో ప్రయత్నిస్తారు. అది సహజ కుతూహలం. పిల్లల్లో పదకొండు, పన్నెండు సంవత్సరాల వయసు నుంచే సెక్స్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగిపోతుంది.



తల్లిదండ్రులు, టీచర్లు సరైన పద్ధతిలో లైంగిక విజ్ఞానాన్ని అందించలేకపోవడం వల్ల ఇంటర్నెట్ మీద ఆధారపడుతున్నారు. అక్కడ చూసినదాన్ని, స్వయంగా అనుభవించే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్లే యుక్తవయసు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్నాయి. సింగపూర్, ఐర్లాండ్, నైజీరియా తదితర దేశాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ చట్టబద్ధం. పిల్లలకు ఏ వయసులో ఏం చెప్పాలనే కచ్చితమైన విద్యా ప్రణాళిక ఉంటుంది. అందుకే అక్కడ అత్యాచారాలు, లైంగిక దాడుల కేసులు తక్కువగా నమోదవుతాయి. మన పిల్లలకు మనమే చెప్పకపోతే ఇంకెవరు చెప్తారు?' అని ప్రశ్నిస్తున్నారు అంజు కిష్.

**ఎవరీమె?**

అంజు కిష్ న్యాయశాస్త్రం, మాస్ కమ్యూనికేషన్‌లో పట్టా అందుకున్నారు. నాగ్‌పూర్‌లో జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఓ సంస్థలో కాపీ రైటర్‌గా పనిచేశారు. చైల్డ్ ఫ్రెండ్లీ బుక్స్ రాశారు. లైంగికతపై పుస్తకాలు అందుబాటులోకి తెచ్చారు. సెక్స్ ఎడ్యుకేటర్‌గా సర్టిఫికెట్ పొందిన తర్వాత, సొంతంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 'పిల్లలను పెంచడం అంటే వాళ్లు అడిగిందంతా ఇవ్వడం కాదు. పెద్ద స్కూల్‌లో చదివించడం అసలే కాదు. కొన్ని విలువలు నేర్పాలి. లైంగిక విద్యలాంటి విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. సాంకేతికత దూసుకుపోతున్న ఈ రోజుల్లో కూడా లైంగిక విద్య గురించి మాట్లాడేందుకు వెనుకా ముందూ ఆలోచిస్తున్నారు. మాట్లాడితేనే కదా.. వాళ్లకు విషయం తెలిసేది, మార్పు మొదలయ్యేది. రహస్యంగా ఉంచాలనుకునే విషయాలను తెలుసుకునేందుకే పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. అందుకే.. మనమే చొరవ తీసుకొని విడమరిచి చెప్పాలి..' అంటున్నప్పుడు అంజు గొంతులో బాధ్యతతో కూడిన ధర్మాగ్రహం.. మార్పు మన నుంచే మొదలుకావాలనే బలమైన సంకల్పం.



# చదువుల తల్లి.. కలైసెల్వి

కీలక పరిశోధన సంస్థల అత్యున్నత విభాగం.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్ నల్లతంబి కలైసెల్వి వ్యక్తిత్వం నిరుపమానం. ఆమె ప్రతిభ కలిగిన ఎలక్ట్రో కెమికల్ సైంటిస్ట్ కూడా. లిథియం-అయాన్ బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే మార్గాన్ని కనిపెట్టి పారిశ్రామిక రంగానికి కొత్త ఉత్సాహం ఇచ్చారు. స్వరాష్ట్రం తమిళనాడులో చవకైన టాయిలెట్ల నిర్మాణానికి ఓ నమూనా అందించారు. కలైసెల్వి ప్రాథమిక విద్యాభ్యాసమంతా తమిళ మాధ్యమంలోనే సాగింది. మాతృభాషలో చదువుకోవడం వల్లే తనలో జిజ్ఞాస పెరిగిందని అంటారు. కలైసెల్వి తండ్రి ఉపాధ్యాయుడు. 'అచ్చంగా అబ్బాయిలానే పెంచారు నన్ను. దాంతో మగపిల్లలతో కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ ఆడేదాన్ని' అని నవ్వుతూ చెబుతారు. కలైసెల్వి మంచి వక్త కూడా. కాలేజీ రోజుల్లో అనేక వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. ఉద్యోగంలో చేరాక కూడా ఆకాశవాణిలో సైన్స్ మీద ఉపన్యాసాలు ఇచ్చారు. 'ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఇప్పటికీ పిల్లలకు పాఠాలు చెప్పడం అంటేనే ఇష్టం' అంటారామె.

## వైన్ ఫేషియల్, వైన్ థెరపీతో గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం? వైన్ ఫేషియల్, థెరపీ ఎలా చేయాలో తెలుసా?



ఫేషియల్ అనేది డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించి, ముఖం తాజాగా మరియు మెరుస్తూ ఉండేలా చేస్తుంది. కాబట్టి నెలకు రెండుసార్లు అంటే ప్రతి 15రోజులకొకసారి ఖచ్చితంగా ఫేషియల్ చేయించుకోవడం చాలా మంది మహిళలకు నిత్యకృత్యంగా మారింది. గోల్డెన్ ఫేషియల్ తో పాటు ఫ్రూట్ ఫేషియల్, మడ్ ఫేషియల్, ముత్యపు (సిల్వర్) ఫేషియల్, ఆయిన్ ఫేషియల్ ఇప్పుడు మహిళలకు అందాన్ని మెరుగుపరచుకునే వాటిలో ఇవి నంబర్ వన్ గా ఉన్నాయి. కాస్మోటాలజిస్ట్ ఆర్. ప్రియా స్త్రీలు తమ అందాన్ని మెరుగుపరుచుకోవడంలో స్పా మరియు థెరపీ వంటి బ్యూటీ ట్రీట్‌మెంట్‌ల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందించారు. మనం రెగ్యులర్ గా తినే పండ్లలో ద్రాక్ష పండ్లు ఒకటి. ద్రాక్ష గింజలు, ఆకు, ద్రాక్షపండులోని గుజ్జు ఇవన్నీ చర్మం ఆరోగ్యానికి బాగా సహాయపడుతాయి. ద్రాక్షలో విటమిన్ ఎ, సి మరియు డి పుష్కలంగా ఉన్నాయి. ఇందులో అమినో యాసిడ్ మరియు మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగపడే ద్రాక్ష ఇప్పుడు అందాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

వైన్ అందించే చర్మ సౌందర్య రహస్యలను పనీర్ ద్రాక్ష అని పిలువబడే నల్ల ద్రాక్ష నిజంగా ఆరోగ్యకరమైనది. ద్రాక్షతో తయారు చేసిన ఎరుపు, గులాబీ మరియు తెలుపు వైన్లను సౌందర్య చికిత్స కోసం ఉపయోగిస్తారు. ఈ వైన్లలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని సాగే ఫైబర్‌లను పునరుద్ధరించి చర్మం ముడతలను తగ్గిస్తాయి. ఈ విధంగా మీరు వృద్ధాప్య రూపాన్ని అందంగా నివారించవచ్చు. ఇలా వైన్ అందించే మరిన్ని చర్మ సౌందర్య రహస్యలను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం..

27నుండి బుధాదిత్య యోగంతో ఈ రాశులకి బంపర్ ఆఫర్ డబ్బేడబ్బు.. వైన్ ఫేషియల్ – ఎండ వల్ల ముఖం పాలిపోతుంది. తమ చర్మం అసలు రంగు వెలిసిపోయిందని, చర్మం డల్ గా కనిపిస్తోందని ఫిర్యాదు చేసే వారికి వైన్ ఫేషియల్ ఒక గొప్ప ఎంపిక. ఈ ఫేషియల్‌లో, ముఖాన్ని శుభ్రపరచడం, టోన్ చేయడం, స్క్రబ్ చేయడం మరియు సాధారణ ఫేషియల్ లాగా మసాజ్ చేయడం జరుగుతుంది. ఇతర ఫేషియల్స్ కంటే వైన్ ఫేషియల్ ఎక్కువ రంగును మరియు తక్షణ అందాన్ని ఇస్తుంది.

రుచిలో కాస్త చేదుగా ఉన్నప్పటికీ, ఈ చక్కెర బాదం మధుమేహం-కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది వైన్ థెరపీ వైన్‌తో మొత్తం శరీర చికిత్సను వైన్ థెరపీ అంటారు, ఇది శరీరాన్ని పునరుజ్జీవింపజేయడానికి మరియు కాంతివంతం చేయడానికి మరియు శరీరంలోని ముడతలను వదిలించుకోవడానికి. వృద్ధాప్యం వల్ల చర్మంలో ముడతలు వస్తాయి. దీనితో బాధపడేవారు వైన్ థెరపీ వల్ల ప్రయోజనం పొందవచ్చు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉల్లిపాయ రసం తాగండి, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది! చర్మసౌందర్యానికి వైన్ ను ఎలా ఉపయోగించాలి? నల్ల ద్రాక్ష గింజ మరియు చర్మాన్ని మెత్తగా చేసి శరీరమంతా పూయాలి. ఇది స్క్రబ్బర్ లాగా పని చేయడం వల్ల శరీరంపై రుద్దితే మృతకణాలు, మురికి తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంలో మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకుంటాయి. దీని తర్వాత 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయాలి. దీని తర్వాత వైన్ కలిపిన జెల్లు లేదా క్రీములను శరీరమంతా అప్లై చేయాలి.

చివరగా, వైన్ సీరంను వర్తించండి. దీంతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఇది శరీరానికి యవ్వన రూపాన్ని మరియు మెరుపును ఇస్తుంది. వైన్ స్పా- ఒక పెద్ద కుండలో 3 కిలోల నల్ల ద్రాక్షను వేసి, 10 లీటర్ల నీరు వేసి, ద్రాక్షను మెత్తగా మెత్తగా చేయాలి. వైన్ స్పా అంటే ఆ నీటిలో మూడు పావుగంట సేపు పడుకుని విశ్రాంతి తీసుకోవడమే. దీంతో చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. తాజా మరియు యవ్వన రూపాన్ని ఇస్తుంది. దీనికి రుసుము 2500 నుండి 3500 రూపాయల వరకు ఉంటుంది. ఇది వారి చర్మాన్ని బట్టి మారుతుంది.

వైన్ ఉపయోగించి బ్యూటీ ట్రీట్ మెంట్స్ తీసుకునేటప్పుడు గుర్తుంచుకోవల్సిన విషయాలను పొడి చర్మం ఉన్నవారు స్వీట్ వైన్ వాడాలి. వైట్ వైన్ వద్దు. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు రెడ్ వైన్ వాడటం మంచిది. ఇది చర్మ రంధ్రాలలోకి వెళ్లి మొటిమలు మరియు వీనల్ ట్యూమర్‌లను నివారిస్తుంది. డ్రై వైన్ సాధారణ చర్మం కోసం ఉపయోగించవచ్చు. ఇందులోని టార్టారిక్ యాసిడ్ మరియు మాలిక్ యాసిడ్ చర్మంలోని జిడ్డును నిలుపుకుని అదనపు అందాన్ని అందిస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు వారికి అదనపు మెరుపును అందించడానికి రెడ్ వైన్‌తో సమానమైన పెరుగును ఉపయోగించవచ్చు.



